జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 15 సంచిక 368 విశాఖపట్నం శుక్రవారం 23 సెప్టెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## రాజమండ్రిలో నితిన్ గడ్కరీ..
# ఐదు ఫ్లైఓవర్లకు శంకుస్థాపన

రాజమండ్రి,ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాజమండ్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు ఫ్లైఓవర్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఐదింటిని 216 నేషనల్ హైవేపై నిర్మిస్తుండటం విశేషం. రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభ వేదికపై నుంచి ఆయన ప్రసంగించారు. అంతకుముందు రాజమండ్రి విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, రాష్ట్ర అధికారులు, బీజేపీ నేతలు కేంద్ర మంత్రికి సాదర స్వాగతం పలికారు. జాతీయ రహదారి నంబర్ 216 పై మోరంపూడి, జొన్నాడ జంక్షన్, ఉండ్రాజవరం జంక్షన్, తేతాలి, కైకవరం వద్ద నాలుగు లేన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తున్నారు. ఇందుకు



దాదాపు రూ. 3 వేల కోట్ల నిధులు కేటాయించారు. అలాగే, వాకలపూడి-ఉప్పాడ-అన్నవరం జాతీయ రహదారిపై లేనింగ్, సామర్లకోట-అచ్చంపేట జంక్షన్ హైవేపై 4 లేనింగ్, రంపచోడవరం నుంచి కొయ్యూరి వరకు జాతీయ రహదారిపై 2 లేన్ల నిర్మాణం పనులకు కూడా నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. గతంలో వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు. కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుండటం వల్ల విచారం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల వెంబడి పెద్ద మొత్తంలో మొక్కలు నాటి వాతావరణాన్ని కాలుష్యరహితంగా మార్చాలని పిలుపునిచ్చారు. చక్కెర ద్రావకం నుంచి బయో ఇంధనాన్ని తయారుచేసేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. అలాగే, మొలాసిన్, నూకల నుంచి బయోఇథనాల్ తయారుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 100 శాతం బయో ఇథనాల్‌తో వాహనాలు నడిపేలా చర్యలు తీసుకున్నప్పుడే కాలుష్యాన్ని పారదోలవచ్చునన్నారు. భవిష్యత్ అంతా హైడ్రోజన్‌తో నడిచే వాహనాలదే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణాశాఖ మంత్రి రామలింగేశ్వరరావు, ఎంపీలు భరత్‌రామ్, పిల్లి సుభాష్‌చంద్రబోస్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బీజేపీ ఏపీ చీఫ్ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరికి ఒకటే పోస్ట్..
## క్లారిటీ ఇచ్చిన రాహుల్ గాంధీ



కొచ్చి,ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు అక్టోబర్ 17వ తేదీన జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ హోదా కోసం పోటీపడే వారి గురించి రాహుల్ గాంధీ ఓ వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరు ఒక్క పోస్టులో మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత్ జోడో యాత్రలో భాగంగా కేరళలో రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం రాజస్థాన్ సీఎం గెహ్లాట్ పోటీలో నిలబడే ఛాన్సులు ఉన్నాయి. గెహ్లాట్ డబుల్ రోల్ ప్లే చేస్తారా అన్న ప్రశ్నలు ఇతర నేతలు సంధించారు. ఆ అంశంపై ఇవాళ రాహుల్ గాంధీ క్లారిటీ ఇచ్చారు. ఉదయ్‌పూర్ ఒప్పందం ప్రకారం ఒక్కరికి ఒక్క పోస్టు మాత్రమే వర్తిస్తుందని రాహుల్ చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ అనేది ఓ ఐడియాలజికల్ పోస్టు అని, కొన్ని ఐడియాలకు ప్రతిరూపమని, ఓ నమ్మకమైన వ్యవస్థకు నిదర్శనమి, ఇండియా విజన్‌కు సంకేతంగా ఆ పోస్టు నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. ఇక అధ్యక్ష పదవి కోసం పోటీపడే వారి సంఖ్య పెరుగుతోంది. మనీశ్ తివారి కూడా కాంగ్రెస్ చీఫ్ పోస్టుకు పోటీపడనున్నట్లు తెలుస్తోంది. అశోక్ గెహ్లాట్, శశి థరూర్, కమల్‌నాథ్ ఆ పదవికి పోటీపడనున్నట్లు తెలుస్తోంది.

## అధ్యక్షుడిగా జగన్ ఐదేండ్లే ఉంటారు: సజ్జల



అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జగన్ టెన్యూర్‌పై వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చారు. పార్టీ అధ్యక్షుడిగా ఆయన ఐదేండ్లే ఉంటారని చెప్పారు. జీవితకాలం అధ్యక్ష పదవిని చేపట్టేందుకు జగన్ తిరస్కరించారని ఆయన తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవికి ఎవరూ శాశ్వతంగా ఉండరని, దీనిపై ప్రజలకు మీడియా ద్వారా వివరణ ఇవ్వాలని కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం వైసీపీ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన విషయం తెలిసిందే.వైసీపీ అధ్యక్షుడిగా ప్రస్తుతానికి జగన్ ఉంటారని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజానికి పార్టీ శాశ్వత అధ్యక్ష పదవిని స్వీకరించడం జగన్‌కు సుతారమూ ఇష్టం లేదని, అందుకే ఆ పదవిని చేపట్టేందుకు జగన్ తిరస్కరించారని చెప్పారు. అందుకే శాశ్వత అధ్యక్షుడి అంశం ప్లీనరీ మినిట్స్‌లోకి ఎక్కలేదని తెలిపారు. అందువల్ల పార్టీకి శాశ్వత అధ్యక్షుడు ఎవరూ లేరని పేర్కొన్నారు.జగన్ శాశ్వత అధ్యక్షుడిగా అంగీకరించకపోవడంతో ఆయన ఐదేండ్ల కాలానికి మాత్రమే ఆ పదవిలో ఉంటారని సజ్జల తెలిపారు. ఆ తర్వాత తిరిగి ఎన్నిక జరుగుతుందని చెప్పారు. ఇదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలిపినట్లు సజ్జల వెల్లడించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం అడిగిన మాట వాస్తవమేనని, అందుకు సంబంధించి వివరణను కమిషన్ కు పంపామని సజ్జల తెలిపారు.



## 5 రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం.. 340 కోట్లు ఖర్చు చేసిన బీజేపీ

న్యూఢిల్లీ: ఈ ఏడాది అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అయితే ఆ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ సుమారు 340 కోట్లు ఖర్చు చేసినట్లు ఎన్నికల సంఘం రిపోర్ట్ ద్వారా వెల్లడైంది. ఇక ఆ రాష్ట్రాల్లోనే కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారం కోసం సుమారు 194 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీ తెలిపింది. బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన ఎన్నికల ఖర్చు రిపోర్ట్‌లను ఎన్నికల కమీషన్ రిలీజ్ చేసింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ తమ పార్టీ ప్రచారం కోసం 340 కోట్లు ఖర్చు చేసింది. యూపీలో 221, మణిపూర్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 43, పంజాబ్‌లో 36, గోవాలో 19 కోట్లు ఖర్చు చేసింది బీజేపీ. ఈ 5 రాష్ట్రాల్లోనే 194 కోట్లు ఖర్చు చేసినట్లు కాంగ్రెస పార్టీ ఈసీకి ఇచ్చిన తన నివేదికలో తెలిపింది.

# ఎన్టీఆర్ పేరుమార్పు అనాగరిక చర్య: చంద్రబాబు



అమరావతి : ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరుమార్పు బిల్లును వెనక్కితీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు కోరారు. ఈమేరకు ఇవాళ రాజ్‌భవన్‌లో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వం తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఏపీ అసెంబ్లీలో చీకటి జీవో తీసుకొచ్చి ఎన్టీఆర్ వర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ పేరుపెట్టడం అనాగరిక చర్యగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ఆంధ్రప్రజలు ఆరాధ్యదైవమని, నటుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయ, సినీరంగాల్లో ఎన్టీఆర్ ఒక క్రియేటర్‌గా నిలిచిపోయారని అన్నారు. పేద ప్రజల భవిష్యత్ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎన్టీఆర్ ప్రారంభించారని తెలిపారు. ముఖ్య మంత్రిగా ఎన్టీఆర్ వైద్యరంగానికి అనేక సేవలు చేశారని ఆయన హాయంలోనే 1986లో ఆరోగ్య వర్సిటీని ప్రారంభించారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు గాను తాను 1998లో ఆరోగ్యవర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టానని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో ఆంధ్రలో 32 మెడికల్ కళాశాలలు వచ్చాయని తెలిపారు.

**అబద్దాల కోరు**

అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పిన ముఖ్యమంత్రి తాను ఎన్నడూ చూడలేదని అన్నారు. తాను రెండువేల కోట్ల రూపాయలతో ఎయిమ్స్ ను తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ పేరు మార్పు గురించి ఆత్మతో మాట్లాడడం కాదు తండ్రి వైఎస్సార్‌తో మాట్లాడినాడేమోనని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ కంటే రాజశేఖర్‌రెడ్డి గొప్పవ్యక్తని చెప్పుకోవడానికైనా సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఒక విశ్వ విద్యాలయానికి పేరు మార్చాలంటే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్మిషన్ తీసుకున్నారా అని ప్రశ్నించారు.విశ్వ విద్యాలయానికి వైస్‌చాన్స్‌లర్‌గా ఉన్న గవర్నర్ అనుమతి తీసుకోకుండా జగన్ గవర్నర్ వ్యవస్థను కించపరిచే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. గడిచిన మూడేండ్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఆహారం అందించడం లేదని, మందులు అందడం లేదని ఆరోపించారు. జగన్ తీసుకున్న నిర్ణయం స్వయాన ఆయన చెల్లెలు షర్మిల తప్పుబట్టారని తెలిపారు. అవసరమైతే కళాశాలలు కట్టి పేర్లు పెట్టుకోవాలని సూచించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరించాలని గవర్నర్‌ను కోరినట్లు చంద్రబాబు వివరించారు.

## ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ నిపున్, ఐఎన్ఎస్ నిస్తార్



కొచ్చి: రెండు అత్యాధునిక యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ నిపున్, ఐఎన్ఎస్ నిస్తార్‌లు ఇండియన్ నేవీలో చేరాయి. కేరళలోని కొచ్చిలో ఇవాళ జలప్రవేశ కార్యక్రమం జరిగింది. దీంట్లో నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ పాల్గొన్నారు. డైవింగ్ సపోర్ట్ వెసల్స్(డీఎస్‌వీలు)గా పిలువడే ఐఎన్ఎస్ నిపున్, ఐఎన్ఎస్ నిస్తార్‌లు నేవీని మరింత బలోపేతం చేయనున్నాయి. నిస్తార్, నిపున్‌ల రాకతో భారత షిప్పింగ్ ఇండస్ట్రీ సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందని నేవీ చీఫ్ హరి కుమార్ తెలిపారు. ఇదే కొచ్చిలో కొన్ని రోజుల క్రితం స్వదేశీయంగా నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జలప్రవేశం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నౌకల రాకతో భారత నేవీ బిల్డర్స్ నేవీగా మారిందన్నారు. పలు రకాల ఆపరేషన్స్ చేపట్టే సామర్థ్యం ఈ నౌకలకు ఉందని ఆయన అన్నారు. గతంలో నిస్తార్‌ను సబ్‌మెరైన్ రెస్క్యూ వెసల్‌గా వాడారు. 1971లో నిస్తార్ డైవింగ్ ఆపరేషన్స్ చేపట్టింది. పాక్ నేవీ సబ్‌మెరైన్ ఘాజీపై నిస్తార్ అటాక్ చేసింది.

## రాజస్థాన్ సీఎంగా సీపీ జోషీ పేరు ప్రతిపాదించిన అశోక్ గెహ్లాత్



జైపూర్ : కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ పడతారని భావిస్తున్న రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాత్ అసెంబ్లీ స్పీకర్ సీపీ జోషీ పేరును తదుపరి సీఎంగా ప్రతిపాదించారని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ చీఫ్ సోనియా గాంధీతో బుధవారం గెహ్లాత్ భేటీ అనంతరం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర చివరి బడ్జెట్ ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే వరకూ గెహ్లాత్ సీఎంగా కొనసాగుతారని చెబుతున్నారు.జోషితో చాలాకాలంగా గెహ్లాత్ సన్నిహితంగా ఉంటున్నా 2020 జూన్‌లో గెహ్లాత్ ప్రభుత్వాన్ని కాపాడటంలో జోషి సాయపడటంతో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. సచిన్ పైలట్ నేతృత్వంలో ఎమ్మెల్యేల తిరుగుబాటుతో పైలట్ సహా 19 మంది రెబెల్ ఎమ్మెల్యేలకు జోషి అనర్హత నోటీసు జారీ చేశారు.ఇక పార్టీ అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని, ఒక వ్యక్తికి ఒకే పదవి అనే నినాదం అమలవుతుందని గెహ్లాత్‌తో సోనియా స్పష్టం చేయడంతో రాజస్థాన్ సీఎంగా గెహ్లాత్ వైదొలగుతారని ప్రచారం ఊపందుకుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ఎన్టీఆర్ పేరు తొలగిస్తే తెలుగు వారిని అవమానించినట్టే: జ్యోతుల నెహ్రూ

గోకవరం సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా గోకవరం కృష్ణుని పాలెం నుంచి గోకవరం దేవి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది కార్యకర్తలతో నిరసన పాదయాత్ర చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన పత్రాలు తగలబెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ హెల్త్ యూనివర్సిటీ కి ఎన్టీఆర్ పేరు ను తొలగించడం తెలుగు ప్రజల్ని అవమానించి నట్టే అని అన్నారు. . తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ అన్న



నందమూరి తారకరామారావు గారి పేరున ఉన్న యన్ టి ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించి వైస్సార్ పేరును పెట్టడం ఒక మూర?త్వపు చర్య అన్నారు. 1986 లో అన్న ఎన్టీఆర్ స్థాపించిన హెల్త్ యూనివర్సిటీ కి 1998 లో చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పేరు పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జగన్ తండ్రి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ కి డాక్టరేట్ వస్తే డాక్టర్ ఎన్టీ రామారావు హెల్త్ యూనివర్సిటీ అని పేరు పెట్టడం మర్చిపోయావా నీవు అని అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగు వాడి ఆత్మ గౌరవం కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని, రాష్ట్రాన్ని గొప్ప అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి అని, ఎన్టీఆర్ అంటే గుర్తుకు వచ్చేది ఒక సంక్షేమ పాలన అని అన్నారు. ఎన్టీఆర్ ఒక తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి మాత్రమే కాదు ఒక సామాజిక వ్యక్త అని అన్నారు బూటకం కబుర్లు చెప్పే ఈ వైస్సార్సీపీ నాయకుల కు కడప జిల్లాగా రాజశేఖర్ రెడ్డి పేరు పెడితే ఆ తర్వాత వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం ఆ పేరును కొన సాగించలేదా అని గుర్తు చేశారు. ప్రపంచంలోని తెలుగు వారందరూ బాధపడే విధంగా ఎన్టీఆర్ పేరు తొలగించడం వల్ల ఈ రోజు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు అని జ్యోతుల నెహ్రూ ప్రశ్నించారు. .ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి లు కోర్పు లచ్చయ్య దొర, ఎస్ వి ఎస్ అప్పలరాజు, గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల రాము, అడపా భరత్, కన్నబాబు , పాలూరి బోసు బాబు , ఈది అశోక్, గుణిపే భరత్, గుండా శివప్రసాద్, బత్తుల సత్తిబాబు, కొమరం శ్రావణి ,బుజ్జి , ఉంగరాల గణేష్, పోసిన ప్రసాద్, నారా ప్రసాదు, సత్యం పెద్దబ్బులు బాదంపూడి ప్రకాష్ వరసాల గుబ్బరాజు పిట్ట అరుణ నలమహా రాజు, రాయవరం శ్రీను, చింతల రామకృష్ణ ఆకుల కాశి, పురం శెట్టి శివాజీ, పోతుల మోహన్ రావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, క్లస్టర్ ఇన్చార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాజమండ్రి లో ఫ్లయ్ ఓవర్ శంకుస్థాపన తో నెరవేరిన చిరకాల వాంఛ





తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోఏ.ఎం.పి భరత్ రామ్ చొరవతో రాజమండ్రి వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది ఈరోజు మోరంపూడి ఫ్లయ్ ఓవర్ శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ,ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో3000కోట్ల రూపాయల తో 8 ఫ్లయ్ ఓవర్లు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు రాజమండ్రి ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కృషి తో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు కేంద్ర ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా రాష్ట్రానికి మరిన్ని నిధులు కేటాయించాలని తెలిపారు.రాష్ట్ర బి.జే. పి అధ్యక్షులు ,ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ లు,పాల్గొన్నారు .

## అన్ని వర్గాలని కలుపుకొని జన సైనికులు పనిచేయాలి..

**జనసేన నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు**



వినుకొండ సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి ):అన్ని వర్గాలని కలుపుకొని ఐక్యంగా జనసేన పార్టీ అభ్యున్నతికి జనసైనికులు ముందుకు సాగాలని జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసరావు కోరారు. గురువారం వినకొండకు వచ్చినాయన కారంపూడి రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రైతులను కౌలు రైతులను నట్టేట ముగిందన్నారు. అప్పుల బాధ తాలలేక ఆత్మహత్యలు గురైన కౌలు రైతు కుటుంబాలను ఆదుకునేందుకు అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యత కుటుంబాలను కలిసి సాయం అందిస్తూ భరోసానిస్తున్నారని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల వెంట ఉండి నిజాయితీగా పోరాడుతున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారిపై దత్తపుత్రుడు అంటూ అనేక విమర్శలకు దిగుతున్న దుష్ట వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సామాజిక ముద్ర వేస్తున్న వైసీపీకి గుణపాఠం చెప్తూ అన్ని వర్గాలను కలుపుకొని వారికి బాధ్యతలు అప్పగించి పార్టీ విజయానికి మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభ్యున్నతికి సేవలందించే ప్రతి జనసైనికున్ని గుర్తించి పార్టీ ప్రత్యేక స్థానం కల్పిస్తుందని తెలిపారు. సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శిని శంకర శ్రీనివాసరావు, అధ్యక్షులు షరీఫ్, లీగల్ అడ్వైజర్ నక్క రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ కారుపల్లి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాపంగా మారిన 77 జీవో ను రద్దు చేయాలి



పర్చూరు, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : విద్యార్థులకు శాపంగా మారిన 77 జీవోను తక్షణమే రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియం బర్స్మెంట్ ను అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. గురు వారం ఈనెల 26న టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే విద్యాగ్రహ దీక్ష పోస్టర్ ను రేపల్లె శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ,రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాధ్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి దామచర్ల సత్య, తెలుగు విద్యార్థి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు మొవ్వ శరత్ బాబులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగ ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యావ్య వస్థను పునరుద్ధరించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. అర్హులందరికీ విద్యా దీవెన పథకం అమలుచేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం వచ్చాక జాబ్స్ క్యాలెండర్తో నిరుద్యోగులను నిలువునా మోసం చేశారు. అలాగే సామాన్యులకు విధ్యను దూరం చేసి విద్యార్థులు పట్ల శాపంలా మారారు .1994 -2004 మధ్య మరియు2014 - 2019 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 7 డీఎస్సీలు నిర్వహించి మొత్తం లక్ష 70 వేల నియామకాలు భర్తీ చేయడమైనది .ఇందులో రిజర్వేషన్ ద్వారా బీసీ, ఎస్టీ, ఎస్సీ యువతకు భారీ ఉద్యోగాలు పొందారు. గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూప్రతి ఏటా మెగా డిఎస్సీలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి మూడు నాలుగు జగన్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు 50 వేలకు పైగా ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీలు ఉన్నాయి. డిఎస్సి నిర్వహించకపోవడం అంటే సామాజిక న్యాయాన్ని మంటగలపటమే.అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గంజాయి వ్యాపారంలో కింగ్ పిన్ అనంతవరం జగన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఇచ్చి గంజాయి వ్యాపారాన్ని ప్రోత్సహించారు. పదివేల కోట్ల గంజాయి వ్యాపారం జరుగుతుంది ఎక్కడ పట్టుబడ్డ దాన్ని మూలాలు ఏపీలోనే పట్టుబడుతున్నాయి. జగన్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ తో యువతను నిర్వీర్యం చేస్తోంది .మొవ్వ శరత్ బాబు మాట్లాడుతూలిప్రతి ఏటా పోలీస్ శాఖలో 6000 ఉద్యోగాలు ఇస్తామున్న జగన్ రెడ్డి ఆ శాఖలో సుమారు 20 ఏళ్లకు పైగా ఖాళీలు ఉన్న ఒక కానిస్టేబుల్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు.చంద్రన్న ప్రభుత్వం ప్రతినెల 6 లక్షల మంది యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చింది. జగన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ వృద్ధిని రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో తెలుగు విద్యార్థి రేపల్లె నియోజకవర్గ ప్రెసిడెంట్ బత్తుల గోపిరాజు, తెలుగు విద్యార్థి పార్లమెంట్ వేమూరు నియో జకవర్గ ఉపాధ్యక్షులు బోరుగడ్డ ఆనంద్,బాపట్ల పార్లమెంట్ తెలుగు విద్యార్థి సెక్రటరీ పరీశా గోపి, తెలుగు విద్యార్థి వేమూరు నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోగంటి లీలా సాయినాథ్ ,పర్చూరు నియోజకవర్గ విద్యార్థి నాయకులు ఆరే గోపి ,సంతనూతలపాడు నియోజకవర్గ విద్యార్థి నాయకులు బార్గవ్,మహేష్ బాపట్ల పార్లమెంట్ తెలుగు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లో 10,875 మందికి రూ.20.39 కోట్ల లబ్ధి



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూత పథకం మహిళలకు గొప్ప భరోసానిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మూడో విడత చేయూత ద్వారా సెంట్రల్ నియోజకవర్గంలో 10,875 మందికి 20 కోట్ల 39 లక్షల 6 వేల 250 రూపాయల లబ్ధి చేకూరనున్నట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు. పథకం ద్వారా జగనన్న ప్రభుత్వం 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఆర్థిక భరోసానందిస్తూ.. ప్రతి ఏటా రూ.18,750 చొప్పున నేరుగా అక్కచెల్లెమ్మల అకౌంట్ లలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి చేయూత పథకం ద్వారా 2020–21 ఆర్థిక సంవత్సరంలో 6,034 మంది ఆడపడుచులకి రూ. 11.31 కోట్లు.. 2021–22 ఏడాదిలో 6,232 మంది ఖాతాలలో రూ. 11.68 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మొత్తంగా రూ. 43.38 కోట్లు అక్కచెల్లెమ్మలకు మూడేళ్లలో లబ్ధి చేకూర్చినట్లు వెల్లడించారు. లబ్ధిదారుల సంఖ్య ఏటా పెరుగుతున్నా సరే ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయకుండా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తోన్న సాయాన్ని సద్వినియోగపరచుకుని మహిళలందరూ ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఆకాంక్షించారు.

## రైతులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ ల చొరవతో, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు అధికారులు వెంటనే ఏర్పాటు చేయటం హర్షణీయమని, వ్యవసాయ సలహా మండలి (ఆర్ బి కె )చైర్మన్ కావూరి రమణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చీరాల మండలం కావూరి వారిపాలెంలో, రైతుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు చైర్మన్ రమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఉచిత విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇకనుండి ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్బికే చైర్మన్ కావూరి రమణారెడ్డి తో పాటు, విద్యుత్ శాఖ అధికారులు ఆంజనేయులు, నాగరాజు, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శాంతి, అహింసలతో ప్రపంచాన్ని జయించవచ్చు: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబూరావు



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : శాంతి, సహనం, అహింసా మార్గం ద్వారా, ప్రపంచాన్ని జయించవచ్చని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరమ్ చైర్మన్, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబురావు అన్నారు. పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్లో ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలను, ఉపాధ్యాయులు పవని భావనచంద్రమూర్తి అధ్యక్షతన, ఘనంగా నిర్వహించారు. ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్క రించుకొని, నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు డాక్టర్ బాబురావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ థెరిస్సా, నెల్సన్ మండేలా తదితర మహనీయు లను స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచశాంతికి తోడ్పాటు అందించాలన్నారు. శాంతి సహనం అహింసలతో వారు ప్రపంచాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాలను గెలిచారన్న విషయాన్ని గుర్తు కు తెచ్చుకొని, స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాల్మన్ రాజు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బి. సి.విద్యార్థిని, విద్యార్థులు వసతి గృహాలు నిర్మించండి



మచిలీపట్నం :22 సెప్టెంబర్ ప్రజాపాలన:గురువారం స్థానిక వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ను,మచిలీపట్నంలో మరిన్ని బి.సి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కృష్ణా జిల్లా బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కోరారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నగరంలో కృష్ణ యూనివర్సిటీ వంటి పలు ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు అవ్వడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడానికి వచ్చిన బి. సి.విద్యార్థిని, విద్యార్థులు వసతి గృహాలు చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి వసతి సౌకర్యార్థం నిలిచిపోయిన బీ.సీ హాస్టళ్ళను నగరంలో ఏర్పాటు చేయించాలని వెనుకబడిన తరగతుల డి. డి. కి బీ.సీ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం సమర్పించడం జరిగిందని శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి పట్టణ అధ్యక్షులు తోట బాబు, జోగి శివ, ఉప్పుతల కోటేశ్వరరావు, జన్ను గోవిందు, ఎం.పవన్ తదితర బి.సి నాయకులు పాల్గొన్నారు.

## గోకవరం మండల కమిటీల పదవి ప్రమాణ స్వీకారం లో జ్యోతుల నెహ్రూ



గోకవరం సెప్టెంబర్ 22: ప్రజా పాలన ప్రతినిధి: కృష్ణుని పాలెం లో గల గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గోకవరం మండలం లోని 14 గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పదవులు పొందిన 557 మందికి నియామక పత్రం జామ మొక్క ఇచ్చి ఘన సన్మానం. చేశారు. తుని టిడిపి ఇన్చార్జ్ యనమల కృష్ణుడు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ రంపచోడవరం మాజీ శాసన సభ్యురాలు వంతల రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా , నెహ్రూ మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరు పదవి అలంకారం కాదని బాధ్యతలు తీసుకుని తెలుగుదేశం పార్టీ విజయం కొరకు సైనికుల వలె పోరాడాలని నియంత పరిపాలన అంతం కావాలంటే పార్టీకి విజయాన్ని చేకూర్చాలని రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయిందని అభివృద్ధి కుంటిపడిందని అన్నారు. జ్యోతుల నెహ్రూ ని మీరు గెలిపించుకుంటే మంత్రి అవ్వడం ఖాయమని చాలా మంచి కార్యక్రమం తీసుకున్నారని అదేవిధంగా మా నియోజకవర్గంలో కూడా చేస్తానని కృష్ణుడు అన్నారు. నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ గారిని గెలిపించుకునే అవసరం అవఖ్యత ప్రతి ఒక్కరిలోనే ఉందని గోకవరం మండలం అభివృద్ధి చెందిందంటే జ్యోతుల నెహ్రూ గారి వాళ్లనేనని అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి లు కోర్పు లచ్చయ్య దొర, ఎస్ వి ఎస్ అప్పలరాజు, గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల రాము, అడపా భరత్, కన్నబాబు , పాలూరి బోసు బాబు , ఈది అశోక్, గుణిపే భరత్, గుండా శివప్రసాద్, బత్తుల సత్తిబాబు, కొమరం శ్రావణి ,బుజ్జి , ఉంగరాల గణేష్ , పోసిన ప్రసాదు, నలమహారాజు నారా ప్రసాదు బాదంపూడి ప్రకాష్ సత్యం పెద్దబ్బులు వరసాల గుబ్బరాజు గంగేశ్వర్ రావు నరాల మురళి లక్ష్మీనారాయణ ఎంపీటీసీలు సర్పంచులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రోడ్డు నిర్మించుకున్న వన్నెచింతలపుడికరికాలభక్త యువజన సంఘం



అమలాపురం( ప్రజాపాలన): అందరూ కలిసిఉంటే కలదు సుఖం అనే నిర్వచనం కి మారు పేరుగా నిలిశారు వన్నె చింతలపుడి కరికాల భక్త యువజన సంఘం సభ్యులు పూర్తి వివరాల్లోకెళ్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి బాపి రాజు విధి లో సుమారు 20 ఇల్లు ఉన్నాయి ఒక కల్యాణ మండపం కూడా ఉంది.ఏ శుభకార్యాలు అయిన సరే అక్కేడే సందడి.ఇంత ఉన్న సరి అయిన రోడ్డు మార్గంలేదు.అనేక సార్లు అనేకమంది పడిపోయారు తీవ్రగాయాలయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది. అందరు కలిసి తాత్కాలిక రోడ్డు నిర్మించుకోవాలని ఆలోచనతో సుమారు మూడు లక్షల రూపాయలతో 180 మీటర్ల దూరం రోడ్డు నిర్మించుకున్నారు.అది చూసిన ప్రజలు అంత వారి ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి రోడ్డు నిర్మించుకున్న అందరికీ పలువురు అభినందనలు తెలియజేశారు

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అగ్రవర్ణాలు



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం చానాంబట్ల గ్రామం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అగ్రవర్ణాలు ఎం సుధాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి టీ ఈశ్వర్ రెడ్డి ఎం పవన్ కుమార్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసి దళితవాడలోని దళితులను భయభ్రాంతులను చేస్తున్నారు దళితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసోళ్ళు పట్టించుకోవడం లేదు చంద్రగిరి మండలం దళిత నాయకులు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ధర్నా చేస్తూ నిరసన చేసినారు విగ్రహం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎక్కడ ఉంది ఏమైంది అని దళిత నాయకులు పోలీసు వాళ్ళని అడిగిన సమాధానం చెప్పట్లేదు దళిత నాయకులు మా విగ్రహాన్ని మాకు అప్పజెప్పమని నిరసన చేసినారు.

## 24న కొవ్వలి నరసాపురం రాక



నరసాపురం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఈనెల 24వ తేదీ శనివారం అమెరికా నుండి పట్టణానికి చేరుకోనున్నారు. ఒకరోజు విశ్రాంతి అనంతరం ఆయన సుమారు మూడు వారాలపాటు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులపై పార్టీ నేతలతో పలు సమావేశాలలో పాల్గొంటారని, కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు పాల్గొంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తెలిపారు.

## దేశ రక్షణ భేరి సిపిఎం ప్రచార యాత్ర

రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలంలో కొండమోడు ఎస్సీ కాలనీకి చేరుకున్న సందర్భంగా గ్రూప్ మీటింగులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అనుముల లక్ష్మీశ్వర రెడ్డి. మోడీ విధానాలు ప్రజలపై ఎలాంటి భారాలు మోపుతున్నది, మోడీ పరిపాలన భారతదేశ ఎలా ప్రమాదకరంగా మారింది వివరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ ఎస్ ఆంజనేయ నాయక్, కామ్రేడ్ మెట్టు పిచ్చిరెడ్డి, కామ్రేడ్ ఎస్ దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు శాంతి ఆశ్రమం ట్రస్టు వారు వితరణ



వినుకొండ సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): గోనుగుంట్ల వారి పాలేం పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి వీరబోయిన బాలయ్య గృహం అగ్ని కి ఆహుతి అయింది,ఈ అగ్ని ప్రమాదంలో బాలయ్య ఇంట్లో ఉన్న సామానులు, బంగారపు వస్తువులు,నగదు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిపోయారు, ఈ సమాచారం తెలుసుకున్న శాంతి ఆశ్రమం ట్రస్టు వ్యవస్థాపకులు పూజ్య శ్రీ హిమాలయ గురుదేవుల వారు వెంటనే స్పందించి బాలయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల నగదు, బియ్యం, బట్టలు, వంట సామానులు, బక్కెట్, స్టీల్ బిందె, కూరగాయలను శాంతి ఆశ్రమం ట్రస్టు సభ్యులు ద్వారా బాలయ్య కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శ్రీదేవి శరన్నవరాత్రుల పుస్తక ఆవిష్కరణ



వినుకొండ సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ సన్నిధిలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ఆర్యవైశ్య సంఘం వినుకొండ అధ్యక్షులు ఎం కృష్ణ ఆంజనేయులు చేతుల మీదుగా పుస్తక పంపిణీ ఆవిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి వచ్చేనెల 5వ తారీఖు వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు ప్రతి దినం పూజాది కార్యక్రమాలు హోమాలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అన్నిటి యందు భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించ వలసినదిగా కోరారు. అత్యంత వైభవంగా ఘనంగా కనుల పండగగా నిర్వహించడానికి తలపెట్టామని అందులో భాగంగా పుస్తక ఆవిష్కరణ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నేరెళ్ల పాపారావు పెనుగొండ రమేష్ పెండ్యాల శ్రీనివాసరావు కనేగండ్ల అనంత కోటేశ్వరరావు కోటా ప్రకాష్ జోనల్ గడ్డ బాబ్జి తాత సత్యనారాయణ గదే అనిల్ కుమార్ గజవల్లి నాగ పవన్ అపరాజు అయితా రామారావు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి-రెంటపాళ్ళ ఆటో పాయింట్ ప్రారంభం




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ఎపిఆటోడ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి-పాకాలపాడు-రెంటపాళ్ళ ఆటోపాయింట్ లను సెప్టెంబర్-22, గురువారం, అచ్చెంపేటరోడ్డులోని కోటమ్మసత్రం వద్ద సత్తెనపల్లి రూరల్ యస్.ఐ.బాలకృష్ణ, సత్తెనపల్లి పట్టణ యస్.ఐ.కిషోర్ గార్లు ప్రారంభించి, ఆటోడ్రైవర్లకు ఐడి కార్డులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా జరిగిన సభకు ఎఐటియుసి సత్తెనపల్లినియోజకవర్గ అధ్యక్షులు కంభాల.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సత్తెనపల్లి పట్టణ యస్.ఐ.కిషోర్ ఆటోడ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణ తో,ట్రాఫిక్ నిభంధనలు పాటిస్తూ ,తమవృత్తిని కోనసాగించాలన్నారు.సత్తెనపల్లి రూరల్ యస్.ఐ.బాలక్రిష్ణ మాట్లాడుతూ ఆటోడ్రైవర్ల చేతిలో ప్రయాణికుల జీవితాలు ఉన్నాయని,సురక్షిత ప్రయాణం అందించాల్సిన భాధ్యత ఆటోడ్రైవర్ల దే అన్నారు. డ్రంకెన్ డ్రైవ్,ఒవర్ లోడ్,ట్రాఫిక్ అంతరాయం కలిగించడంలాంటివి లేకుండా క్రమశిక్షణతో డ్రైవర్లు వ్యవహరించాలన్నారు.ఈకార్యక్రమంలో ఎఐటియుసి సత్తెనపల్లినియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు,న్యాయవాది, నరిశేటి. వేణుగోపాల్, సిపిఐ సత్తెనపల్లినియోజకవర్గ కార్యదర్శి, పి.యిర్మీయా, మాజీ ఆటోయూనియన్ నేత, చల్లా.శ్రీను,ఎఐటియుసి సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు డి.ఆర్.మస్తాన్,గార్లపాడు ఆటోపాయింట్ అధ్యక్షులు, జోన్నలగడ్డ.నాగయ్య, పోకల.శంకర్,చిరంజీవి, సతీష్ ,పోలేరయ్య,సుభాని, రెంటపాళ్ళ ఆటోపాయింట్ ఆటోయూనియన్ నాయకులు,ఏకుల.కోటేశ్వరరావు, యస్.కె.ఘన్ షైదా,రాయపూడి. జక్రయ్య,తమ్మిశెట్టి.శివనాగప్రసాద్,సుధాలింగారావు,జమళ్ళమూడి.వినోద్,కోడెల. ప్రభాకర్, పాకాలపాడు ఆటోపాయింట్ నాయకులు,బలభద్ర.వందనం,షేక్.బాజీ,ముప్పాళ్ళ.రమేష్,కోతారు.వేణు, షేక్.నబీ,జి.గంటయ్య, పి.రామిరెడ్డి, సయ్యద్ ఫకూర్,జాన్ షైదా,బక్కా.శ్రీకాంత్,ఆదంసాషెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టితవ్వకాలు నిర్వహిస్తూ ఇదేమని ప్రశ్నించిన రైతుల పంటను టిప్పర్లతో తొక్కిస్తున్న కృష్ణారెడ్డిపై అధికారులు చర్యలు చేపట్టాలి

**డీబీ హెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్**



పల్నాడు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామ పరిధిలో సుమారు 6నెలలుగా ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా అక్రమ మట్టితవ్వకాలు యధేచ్ఛగా నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి అతని అనుచరులపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోబట్టే ఈరోజు ఇదేమని ప్రశ్నించిన మా సొరకాయ పంటను కృష్ణారెడ్డి వారి అనుచరులతో కలసి మట్టితో చదును చేసి నాశనం చేశారని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ అన్నారు.రావిపాడు గ్రామానికి చెందిన రైతుల వద్ద నుండి కౌలుకు 6ఎకరాలు తీసుకొని గోదా బాబూరావు,గోదా రమేష్ కుమార్ లు ఇరువురు సాగుచేసుకుంటున్నారని ఆ పొలంలో సొరకాయ,చిక్కుళ్ళు,కాకరకాయ పంటలను పండిస్తున్నామని ఈరోజు నల్లగార్లపాడు గ్రామ పరిధిలో ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా మట్టితవ్వకాలు చేపడుతూ మా పొలంలోకి మట్టి టిప్పర్లు ఎందుకు తిప్పుతున్నారని ప్రశ్నించిన గోదా బాబూరావు,కుమారిలపై బెదిరింపులకు పాల్పడటమే కాకుండా అక్రమ మట్టితవ్వక వ్యాపారి కృష్ణారెడ్డి అతని అనుచరులు చేనులో కోసిన సొరకాయలను కూడా టిప్పర్లతో తొక్కించి పంటపొలంలోకి టిప్పర్లను తిప్పి పంటను నాశనం చేశారని లారీ టిప్పర్లను పంటపొలం మధ్యనున్న రహదారిపై ఆపి ఘటనపై అధికారులకు ఫిర్యాదు చేశామని వెంటనే ఘటనపై సమాచారమందుకున్న రొంపిచర్ల పోలీసులు ఆయా టిప్పర్ల డ్రైవర్లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారని తెలిపారు.ఈ సంధర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే అక్రమ మట్టితవ్వక వ్యాపారి కృష్ణారెడ్డి మరియు అతని అనుచరులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. 6నెలలుగా అక్రమ మట్టితవ్వకాలపై రొంపిచర్ల అధికారులకు,మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోబట్టే అక్రమ మట్టి తవ్వకాల వ్యాపారి కృష్ణారెడ్డి ఆగడాలకు అంతులేకుండా పోయిందని తక్షణమే నల్లగార్లపాడు గ్రామ పరిధిలో మైనింగ్ అనుమతులు లేకుండా ఎన్ని ఎకరాలలో ఇలా అక్రమ మట్టితవ్వకాలు నిర్వహించారో తక్షణమే నరసరావుపేట ఆర్డీవో విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు.

## లీలా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



చందర్లపాడు సెప్టెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి: నందిగామ పట్టణంలో లీలా ప్రసాద్ వీఆ ర్వో గా విధులు నిర్వహిస్తున్నారు అయన రామన్న పేట గ్రామానికి చెందిన వ్యక్తి అయన సతీమణి వెంక ట సుజాత ఆ కస్మికంగా విద్యుత్ షాక్ సంభవించడం వలన తీరని లోకాలకు వెళ్ళిపోయారు ఆమె భౌతిక కాయాన్ని స్వ గ్రామమైన రామన్నపేట గ్రామానికి తరలించారు స్థా నిక ఎమ్మెల్సి మొండితోక జగన్ మోహన్ వుదర్శించి అంజలి ఘటించారు ఆయన కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



కంచికచర్ల సెప్టెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి: తెలి యని ఒక ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ముఖ్య మంత్రి అవ్వడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొ న్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరు ను తొలగించడానిఖండిస్తూ కంచికచర్ల మండల టిడి పి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో చెవి టికల్లు సెంటర్ గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద దేశం పార్టీ శ్రేణులతో కలిసి కొద్దిసేపు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యా తిని నలుదిసిన వ్యాప్తి చేసిన మహానేత ఎన్టీఆర్ అని కోగంటి అన్నారు. ఎన్టీఆర్ పేరును దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డాయని ద్వి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల కోసం అ హర్నిశలు శ్రమించిన మహానేత నందమూరి తారకరా ముడేనాని అలాంటి మహానుభావుడు పేరు రాష్ట్ర ప్ర భుత్వం మార్చటం చాలా దారుణమని ఇది తెలుగు రాష్ట్ర ప్రజలఅవమానించటమేనన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం గావించారు ఈ కా ర్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేమా వెంకట్రా వు నంబూరు నాగేశ్వరరావు వేలగా తిరుపతిరావు అన్నదాత రామకృష్ణ గుత్తారత్నం పంచాయతీ వార్డు మెంబర్సగుత్తా ఓంకార్ గూడవల్లి గణేష్ శేషం కన కరత్నంబుడ్డి సూర్య ప్రకాష్ గుత్తా రమేష్ చాప మో హన్ జూలూరు విశ్వనాథం కేబుల్ ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘ విస్తరణలో స్త్రీలదై కీలకమైన పాత్ర: సిస్టర్ రూత్ రత్నం



నందిగామ సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక పాత బైపాస్ రోడ్ లోని షాలేము ప్రార్ధనా మందిరం నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ ఆధ్వర్యంలో స్త్రీల సదస్సు నిర్వహించారుఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చే సిన హైదరాబాదుకు చెందిన గ్లోబల్ ఫెయిత్ మినిస్ట్రీ స్ వ్యవస్థాపకులు రూత్ రత్నం మాట్లాడుతూ " క్రైస్త వ సంఘ స్థాపనలో స్త్రీలు ముఖ్యమైన భూమికను పో షించారని, సంఘము నలుదిశల విస్తరించడానికి స్త్రీల శక్తిసామర్థ్యాలే ప్రధానమైనవని, మరింత నిపుణత, పారదర్శకత, ప్రార్థనలతో సంఘాలను బలోపేతం చే యాలని సూచించారు.ఈ సదస్సులో విజయవాడకు చెందిన లిజోసెఫ్, సునీత, సుభాషిని, అనిత, విజయ కుమారి, చైతన్య, రాజమణి తదితరులు పాల్గొన్నా రు.

## నేడే వైయస్ఆర్ చేయూత 3వ విడత పంపిణి



మచిలీపట్నం టౌన్ :22 సెప్టెంబర్ ప్రజాపాలన :నవరత్నాలలో భాగంగా మహిళల సమగ్రాభివృద్ధి సాధికారత సాధించేందుకు వివిధ ప్యాపారాలతో వారీ జీవినోపాధిని, వారి కుటుంబ ఆదాయాలను పెంచుకునేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వైయస్ఆర్ చేయూత పథకం 3వ విడత పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం ఈ నెల 23వతేది స్థానిక జడ్పి కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధి కారులుపాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా కుప్పంలో ఈ పధకాన్ని రేపుప్రారంభించనున్నారు.45 నుండి 60 సం.రాల వయస్సు గల బిసి, ఎస్.సి, ఎస్.టి మరియు మైనార్టీ వర్గాలకుచెందిన మహిళలకు ఏడాదికి 18,750 రూ.లు చొప్పున నాలుగు విడతల్లో 75 వేల రూ.ల ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం వైయస్ఆర్ చేయూత పథకం ప్రవేశ పెట్టిందన్నారు. 2020ఆగస్టు 12న ముఖ్యమంత్రి అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ పథకం క్రిందజిల్లాలో మొదటి విడత 98,779 మంది లబ్దిదారులకు రూ. 185.21 కోట్లు విడుదల చేయగా,2021-22 సం.లో రెండవ విడత 1,01,991 మంది లబ్దిదారులకు 191.23 కోట్లు పంపిణీ గావించారు.రేపు మూడవ విడత 98,952 మంది లబ్దిదారులకు రూ.185.54 కోట్లు అందించనున్నారు.ఈ నెల 24 నుండి 29వ తేది వరకు జిల్లాలో నియోజక వర్గాల / మండలాల వారీగా ఆయానియోజక వర్గాల శాసన సభ్యులు వారీ వారీ నియోజక వర్గాలలో వైయస్ఆర్ చేయూత పంపిణీ గావిస్తారని తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 23, సెప్టెంబరు 2022


## ప్రభుత్వాలు చెప్పే ఆర్థిక అసత్యాలు!

దేశ ఆర్థిక వ్యవస్తకి సంబంధించి, ఈ మధ్య పత్రికల్లో వచ్చిన వార్తలు కొన్ని: 'ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్తగా భారత్', 'టాప్ గేర్‌లో జీడీపీ వృద్ధి రేటు', '2025 నాటికి ఐదు లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్తే భారత్ లక్ష్యం', 'భారత్‌లో తలసరి ఆదాయం ఏడాదికి 2వేల 227 డాలర్లు', 'ఎల్ఐసీ ఆస్తులు 42లక్షల 30వేల కోట్లు', 'ప్రపంచ కుబేరుల జాబితాలో 3వ స్తానానికి అదానీ గ్రూపు అధిపతి'.ఇలాంటి వార్తలకు ఆధారం: ప్రభుత్వ ఆర్థిక సంస్తలూబీ వడ్డీ వ్యాపార సంస్తలైన ప్రపంచ బ్యాంకూ, అంతర్జాతీయ ద్రవ్య నిధీ (ఐ.యం.ఎఫ్.) వంటివి చేసే సర్వేలు. ఈ లెక్కలనే ఆర్థికవేత్తలూ, మంత్రులూ వల్లిస్తూ వుంటారు. కానీ, ఇటువంటి వార్తలు సాధారణ ప్రజలకి ఏమాత్రం అర్థం కావు. మేధాశ్రమలు చేసే విద్యావంతులకు కూడా అర్థం కావు, పట్టవు. అవన్నీ ఆర్థికవేత్తలకూ, ప్రభుత్వాలకూ సంబంధించిన వ్యవహారాలే అనుకుంటారు వాళ్ళు. అవి తమ నిత్య జీవితాలని శాసించే విషయాలేననీబీ వాటి గురించి చదివి, వాటిల్లో నిజానిజాలేమిటో లోతుగా ఆలోచించాలనీ మేధావులు కూడా అనుకోరు. అందుకే, పాలకులు చెప్పే ఆర్థిక అసత్యాలు వందల ఏళ్ళుగా నిరాటంకంగా సాగిపోతున్నాయి. మనుషుల మధ్య అసమానతలు కూడా పెరిగిపోతున్నాయి. సమస్యల్లో పడడమే గానీ, వాటికి కారణాలేమిటో, వాటినించీ విముక్తి పొందే మార్గం ఏమిటో రెండు క్షణాలు కూడా ఆలోచించరు. మనం తరచూ వినే మాటలు కొన్ని: అభివృద్ధి (గ్రోత్), వృద్ధి రేటు (గ్రోత్ రేట్), స్తూల దేశీయ ఉత్పత్తి (జీ.డీ.పీ), తలసరి ఆదాయం (పెర్ కాపిటా ఇన్కమ్), దారిద్ర్య రేఖ (పావర్టీ లైన్), వినిమయం (కన్?జంప్షన్). ఉదాహరణకి, 'అభివృద్ధి', 'వృద్ధి రేటు' అనే మాటల్నే తీసుకుందాం. కిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం డబ్బులో అభివృద్ధి ఎక్కువైంది. అంటే, కొత్తగా తయారైన సరుకులు గానీ, 'సేవలు' పేరుతో జరిగే సదుపాయాలు గానీ, కిందటి సంవత్సరం కంటే పెరిగాయి అని అర్థం. సరుకుల్నీ, సేవల్నీ మొత్తం ఉత్పత్తిగా అనుకుంటే, ఆ ఉత్పత్తి విలువని రూపాయిల్లో జీడీపీగా చెపుతారు. కానీ, ఉత్పత్తి విలువ అన్నప్పుడు, కేవలం ఉత్పత్తి కోసం అవసరమైన సాధనాల విలువా, శ్రామికులకు ఇచ్చే జీతాల విలువా మాత్రమే కాదు. సాధనాల విలువని 80 అనీ, జీతాల విలువని 20 అనీ అనుకుంటే, ఈ రెండూ కలిసే పెట్టుబడి విలువ. కానీ, సరుకుల్ని అమ్మినప్పుడు, వాటి కోసం పెట్టిన ఆ 100 పెట్టుబడి మాత్రమే వస్తే, ఏ యజమానీ ఉత్పత్తి చేయించే సరదాకి దిగడు. పెట్టిన పెట్టుబడి విలువ కన్నా ఎక్కువ విలువే రావాలి, వస్తుంది. ఆ ఎక్కువని 20 అనుకుందాం. అది శ్రామికుల శ్రమలనించీ వచ్చే అదనపు విలువ. ప్రతీ సంవత్సరమూ శ్రామికుల శ్రమల నించీ కొత్తగా వచ్చే అదనపు విలువే అభివృద్ధి.కానీ, 'అభివృద్ధి' అనేది, దేశ జనాభా అంతటికీ ఒకే రకంగా అందదు. సరుకుల తయారీకి కావలిసిన 'ఉత్పత్తి సాధనాలు' ఎవరి చేతుల్లో వుంటాయో, ఆ యజమానుల వర్గానికే ఆ అభివృద్ధి అందుతుంది. ఆ సాధనాలను ఉపయోగించి, శ్రమలు చేసి, అదనపు విలువని ఇచ్చే శ్రామికవర్గ ప్రజలకు ఆ అభివృద్ధిలో 'జీతాల' పేరుతో అతికొద్ది మొత్తమే అందుతుంది. (కొన్ని ఉత్పత్తి శాఖలలో మేధా శ్రమలు చేసే వారికి పెద్ద జీతాలే అందినా, యజమానులకు మిగిలేదే ఎక్కువ. దీన్ని వివరంగా చెప్పుకోవడానికి ఇక్కడ చోటు చాలదు.) యజమానులకేమో, సాధనాల ఖర్చూ, కార్మికులకు ఇచ్చే జీతాలూ పోనూ కొంత అదనంగా మిగులుతుంది. ఇదీ అసలు విషయం. ఒక ఏడాది మిగిలింది 100 అనుకుందాం. మరుసటి ఏడాది 100 కంటే ఎక్కువ వస్తే అది వృద్ధి రేటులో అభివృద్ధి. ఉదాహరణకి, 110 వస్తే, ఈ సంవత్సరం జీడీపీ 10 శాతం పెరిగింది అని చెప్పుకుంటారు. ఇంకా పెరిగితే, 'టాప్ గేర్‌లో జీడీపీ వృద్ధి రేటు' అని ప్రభుత్వ గణాంకాల శాఖ ప్రకటిస్తుంది.కుబేరుల జాబితాలో వున్న పరిశ్రమల అధిపతుల (ఉదా: అదానీ గ్రూప్) ఆస్తులు పెరగడానికి కారణం, ఆ కుబేరులకోసం శ్రమలు చేసే శ్రామికుల అదనపు విలువే! వడ్డీ వ్యాపారం చేసే ఇన్సూరెన్సు కంపెనీల ఆస్తులూ, బ్యాంకుల ఆస్తులూ 'వృద్ధి' చెందేది కూడా అదనపు విలువ ద్వారానే. (ఉదా: 'ఎల్?ఐసీ ఆస్తులు 42 లక్షల 30 వేల కోట్లు' అని ఈ వ్యాసం మొదట్లో మనం చదివిన వార్తకి అర్థం అదే). అది ఎలాగంటే, జనాల దగ్గిర ఇన్సూరెన్సు పేరుతోనో, బ్యాంకు డిపాజిట్ల పేరుతోనో డబ్బులు తీసుకుని, వాటిని ఉత్పత్తులు చేయించే పరిశ్రమల యజమానులకు అప్పుగా ఇవ్వడం ద్వారానే వడ్డీలు సంపాయిస్తాయి. ఆ వడ్డీలను పరిశ్రమల యజమానులు, తమ శ్రామికుల నించీ లాగిన అదనపు విలువలోనించే బ్యాంకులకు చెల్లిస్తారు. కాకపోతే, ఆ యజమానులు గానీ, బ్యాంకులు గానీ, 'అదనపు విలువ' అనే ప్రమాదకరమైన మాటని వాడరు. 'లాభం' అని ముద్దు పేరుతో పిలుస్తారు. పెట్టుబడి పెడితే లాభం రావద్దా మరి అనీ, డబ్బు అప్పిస్తే వడ్డీ రావద్దా మరి అనీ, భూమి అద్దెకిస్తే కౌలు రావద్దా మరి అనీ, యజమానులూ, వారి ఆర్థికవేత్తలూ వాదిస్తారు. అదంతా ఎంతో సహజమైన విషయంగా శ్రామిక ప్రజలు కూడా భావిస్తారు. 'ఒక యుగంలో, ప్రజల మెదళ్ళను పాలించే భావాలు పాలకవర్గ భావాలే' అంటే అర్థం ఇదే! శ్రామిక ప్రజలకి కొన్ని ఆర్థిక సత్యాలు తెలియకపోతే అంతే మరి. కానీ, తెలియజెప్పడం పెద్ద కష్టం కాదు. యాభై ఏళ్ళ కిందట బొలీవియా అనే దేశంలో గని కార్మికులకు వాళ్ళ నాయకులు ఎంతో తేలికగా, శ్రమ దోపిడీ గురించి చెప్పినట్టు ఒక పుస్తకంలో చదివాను. కార్మిక నాయకుడు, ఒక పెద్ద కాయితం తీసుకుని, 'మనం ఇంత పని చేస్తే, మన యజమాని, ఇంతే మనకు జీతం ఇస్తాడు' అని, ఆ కాయితంలో ఒక చిన్న ముక్కని చింపి, చూపిస్తాడు. కాయితంలో మిగిలిన చాలా పెద్ద భాగాన్ని చూపించి, 'దీన్ని వాడు ఏ శ్రమా చెయ్యకుండానే, జేబులో వేసుకుంటాడు' అని వివరించాడట! ఎంత తేలిగ్గా చెప్పాడో కదా?'తలసరి ఆదాయం' అని కొన్ని లెక్కలు చెపుతారు. దేశంలో ఒక ఏడాదిలో కొత్తగా వచ్చిన ఆదాయాన్ని, దేశ జనాభాతో భాగిస్తే ఒక మనిషికి సగటున అందే ఆదాయాన్నే తలసరి ఆదాయంగా ఆర్థికవేత్తలు లెక్కకడతారు. మొదట్లో మనం చూసిన ఒక వార్త ప్రకారం, భారతదేశంలో తలసరి ఆదాయం ఏడాదికి లక్షా డెబ్భై వేల రూపాయలు (2 వేల, 227 డాలర్లు) అని ప్రపంచ బ్యాంకు లెక్క కట్టింది. ఈ లెక్కలో వున్న మోసాన్ని అర్థం చేసుకోవడానికి భారతదేశంలో, ఏదో ఒక పెద్ద పెట్టుబడిదారుణ్ణి ఉదాహరణగా తీసుకుందాం (ఉదా: ముఖేష్ అంబానీ). అతని జీతం ఒక ఏడాదిలో 15 కోట్లు! బైటి ఇళ్ళల్లో పాచిపని చేసుకుని బతికే ఒక మనిషికి, నెలకి 5 వేలు అనుకుంటే, ఏడాదికి 60 వేలు. అలాగే ఒక యూనివర్సిటీ ప్రొఫెసరుకి నెలకి లక్ష అనుకుంటే, ఏడాదికి 12 లక్షలు. కానీ, తలసరి ఆదాయం సూత్రం ప్రకారం, పెద్ద పెట్టుబడిదారుడూ, పాచిపని చేసుకు బ్రతికే పని మనిషీ, యూనివర్శిటీ ప్రొఫెసరూ అందరూ ఒకే ఆదాయం పొందుతారు! దీన్ని మించిన ఆర్థిక అసత్యం ఉంటుందా?'దారిద్ర్య రేఖ' అనీ, 'వినిమయం (వాడకం)' అనీ ఒక జంట అసత్యం వుంది. ఒక మనిషి లేదా ఒక కుటుంబం తన ఆదాయం లోనించీ నెలకి ఎంత ఖర్చు పెట్టగలరు అనేదాన్ని బట్టి దారిద్ర్య రేఖని ప్రభుత్వాలు లెక్క కడతాయి. శ్రామిక జనాలకు జీతాలుగా అందేది, కేవలం 'శ్రమ శక్తి విలువే'. అంటే, రోజు తర్వాత రోజు పనికి వెళ్ళడానికి కావల్సిన కనీస జీవనాధారాలు కొనుక్కోవడానికి అవసరమైన డబ్బు మాత్రమే! ఆ డబ్బుతో జీవనాధారాలు ఎంతో నాసిరకం అయినవే అందుతాయి. దారిద్ర్యానికి కారణం, శ్రామిక ప్రజలకు వారి శ్రమ విలువ అంతా అందకపోవడమే అని మాత్రం ఆర్థికవేత్తలు చెప్పరు. ఉచితాల పేరుతో, కొంత ముష్టి విసిరే పథకాలని ప్రవేశపెడతారు.

# ఎందెందు వెదకి చూసిన, అందందే కలదు హిందీ!




సెప్టెంబర్ వచ్చిందంటే సీజన్ వచ్చినట్టే, పద్నాలుగున హిందీ దివస్, పదిహేడున హైదరాబాద్ స్వాధీనం, మోదీ పుట్టినరోజు. నెహ్రూ మొదలుపెట్టిన పనులు ఇంకేమన్నా అమిత్ షా చేస్తున్నారో లేదో తెలియదు కానీ, హిందీ దివస్ మాత్రం ఢంకా బజాయించి మరీ చేస్తారు. ఈ సారి కూడా పద్నాలుగు నాడు, యథావిధిగా, అమిత్ షా, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అన్నట్టుగా, హిందీతో పాటు అన్ని భాషలనూ సమానంగా అవునో కాదో కానీ, సమాంతరంగా అభివృద్ధి చేస్తానన్నారు. సూదిలో దారం లాగా దేశాన్ని హిందీ కలిపి కుడుతుందని కూడా చెప్పారు. ఈ 'హేపీ హిందీ దివస్' విన్నప్పుడు హిందీ రాష్ట్రాల వారికి బాగానే ఉంటుంది కానీ, ఇతరులకు మాత్రం గుండె మండి పోతుంది. తెలుగు భాషా దినోత్సవం నాడు కేంద్రం నుంచి ఇటువంటి శుభాకాంక్షలు ఎప్పుడూ విన్న పాపాన పోము. దేవనాగరి లిపితో హిందీ భాషను అధికారభాషగా గుర్తిస్తూ రాజ్యాంగ సభ 1949 సెప్టెంబర్ 14న ప్రకటన చేసింది. రాజ్యాంగంలో 343 ఆర్టికల్‌లో ఈ విషయాన్ని చేర్చారు. అంతే కాదు, మరో పదిహేను సంవత్సరాల దాకా ఇంగ్లీషు కొనసాగుతుందని చెప్పారు. వివిధ భాషావర్గాల ఆందోళనల వల్ల రూపొందిన అధికార భాషల చట్టం, ఆ పదిహేను సంవత్సరాలు అయ్యాక అమలులోకి వచ్చి, ఇంగ్లీషు వాడకాన్ని కొనసాగించింది. కాబట్టి, ఇప్పుడు హిందీ ఏకైక జాతీయస్థాయి అధికార భాష కాదు, హిందీ కంటె అధికంగాను, విస్తృతంగానూ ఇంగ్లీషే అన్ని అనుసంధాన అవసరాలకు ఉపయుక్తం అవుతున్నది. అమిత్ షా హిందీ గురించి మాట్లాడుతున్నప్పుడల్లా, అదొక్కటే అధికారభాష అన్నట్టుగా ధ్వనిస్తూ ఉంటారు. రాజ్యాంగం ప్రకారం మొత్తం 22 అధికారభాషలున్నాయి, వాటి మధ్య ప్రత్యేకమైన తారతమ్యం లేదు, పార్లమెంటు, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలను, రాష్ట్రాలతో ఉత్తరప్రత్యుత్తరాలను హిందీ, ఇంగ్లీషులో నిర్వహించవచ్చునని తప్ప. ప్రజా రంగంలోనూ, ప్రజాభిమతంలోనూ హిందీకి జాతీయ అనుసంధాన భాష ప్రతిపత్తి వచ్చి ఉంటే, అమిత్ షా అంతగా అంగలార్చవలసిన అవసరం లేదు. "నమ్మండి, హిందీ వల్ల మీకు ఇబ్బంది ఏమీ లేదు, స్థానిక భాషలకు హిందీకి మధ్య ఎటువంటి స్పర్థా లేదు, అనుసంధానానికి ఇంగ్లీషును వదిలి, హిందీని తీసుకోండి" అని షా, ఆయన ప్రభుత్వం ఈ మధ్య కాలంలో పదే పదే విజ్ఞప్తులు చేస్తున్నారు. ఊరికే అభ్యర్థనలు మాత్రమే కాదు, క్షేత్రస్థాయిలోను, అధికార స్థాయిలోనూ కూడా తగిన ప్రయత్నాలు చేస్తున్నారు. భాషా ప్రాంతీయవాదంతో అధికారానికి వచ్చిన పార్టీలు, ఇప్పుడు ఆ నాటి తమ భావోద్వేగాలను మరచిపోయాయి కాబట్టి, ప్రతిస్పందనలు అంతంత మాత్రంగానే వస్తున్నాయి కానీ, స్థానిక భాషలన్నిటి చాప కిందికీ నీరు చేరుతున్నది. కేంద్రమంత్రులు చాలా మంది ఇంగ్లీషు మాట్లాడడం మానేశారు. ప్రధానమంత్రి అరుదుగా తప్ప ఇంగ్లీషు ఉపయోగించరు. జాతీయరహదారులన్నిటి మీదా హిందీలోనే మైలురాళ్లు ఉంటాయి. కేంద్రప్రభుత్వ కార్యాలయాలతో కాల్స్ మాట్లాడవలసి వస్తే, హిందీ వచ్చి తీరాలి. ఎందుకంటే, అవతలవైపు మరో భాష రాదు. మాతృభాషే అధికారభాష అయి, ఉపాధి భాష అయితే, ఆ భాషావ్యవహర్తలకు కలిగే అదనపు అవకాశం ఎవరికైనా కడుపుమండిస్తుంది. వైవిధ్యాన్ని విస్మరించిన ఏ జాతీయవాదంలో అయినా, బాధితులు రకరకాల అల్పసంఖ్యాకవర్గాలే! హిందీ తప్ప మరొకటి రానివాళ్లు కూడా గౌరవస్థానాలలో, అధికార పీఠాలలో ఉంటుంటే, తెలుగు తప్ప మరొకటి రాకపోతే, అవమానాలా? తెలుగు తప్ప మరొక భాష రాకపోతే, అత్యవసర ద్వారం వద్ద కూర్చోకూడదా? మరి ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే, అత్యవసర ద్వారం వద్ద కూర్చున్నవారికి తెలుగు రాకపోతే? విమానసిబ్బంది స్థానిక ప్రయాణీకులతో సంభాషించలేకపోతే? ప్రత్యక్ష సాక్షి అయిన అహ్మదాబాద్ ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవస్మిత చక్రవర్తి చేసిన ట్వీట్‌ను ఉటంకిస్తూ, తెలంగాణ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను ఉద్దేశించి చేసిన ట్వీట్ ప్రశంసనీయమైనది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలుగు భాష ప్రాతిపదికగా, ప్రభుత్వంలోని ఒక ముఖ్యుడు స్పందించడం విశేషం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భాష గురించి, తెలుగు వారి అవమానాల గురించి స్పందించేవారే లేరనుకోండి, వారు పేర్లు మార్చుటలో నిమగ్నమై ఉన్నారు. అన్ని విమానకంపెనీల ఫ్లైయిట్ అటెండెంట్‌లు తాము హిందీ ఇంగ్లీషుతో పాటు, పంజాబీయో మరాఠీయో కూడా మాట్లాడగలమని చెబుతారు కానీ, తెలుగు కూడా వచ్చునని చెప్పడం ఒక్కసారి కూడా వినము. రెండు తెలుగు పట్టణాల మధ్య జరిగే విమానప్రయాణంలో కూడా ప్రయాణీకులకు సూచనలు, ప్రకటనలు తెలుగులో వినిపించవు. ఈ జాతీయ ఎయిర్‌లైన్స్ కంటె, ఎమిరేట్స్, ఖతార్ వంటి అంతర్జాతీయవిమాన కంపెనీలు మేలు. కాలక్షేపం కోసం అందుబాటులో ఉంచే సినిమాలలో, సంగీతంలో తెలుగువి కూడా ఉంటాయి. హిందీని పెంచిపోషించే విధానాల ఫలితమే, ఈ ఇండిగో ఉదంతంలో వ్యక్తమైన దుర్మార్గం. సకల రంగాలలో అనుభవమవుతున్న వివక్షకు ఇదొక నమూనా కూడా. ఈ భాష సమస్య అన్నది, భాషాసాహిత్యాల సేవకు సంబంధించిన వ్యవహారం కాదు. ప్రజల ప్రతిపత్తికి సంబంధించిన అంశం. హిందీ మన జాతీయ భాష కాదు, అని కన్నడ నటుడు సుదీప్ అనడంలో, ఎందుకు కాదు, అదే తన మాతృభాష, జాతీయ భాష అని అజయ్ దేవగన్ అనడంలో కానీ, రెండు భాషా సినీరంగాల స్పర్థ, ఆత్మగౌరవ ప్రకటనలు ఉన్నాయి. స్థానికభాషల ప్రతినిధుల ప్రకటనలో ఆత్మవిశ్వాసం కనిపిస్తే, జాతీయస్థాయి భాషగా అనుకునేవారి ప్రకటనల్లో అహంకారం ధ్వనిస్తుంది. అందరమూ సమానం అనే ఆహ్వానం ధృతరాష్ట్ర కౌగిలిని స్ఫురింపజేస్తుంది. అమిత్ షా దగ్గర నుంచి, అజయ్ దేవగన్ దాకా తరచు విస్మరిస్తున్నదేమిటంటే, హిందీ మన జాతీయ భాష (నేషనల్ లాంగ్వేజ్) కాదు. కేవలం అధికార భాష మాత్రమే. జాతీయస్థాయిలో వినియోగించగలిగే అధికారభాష. అంతే.

పత్రికలు, టీవీ, సినిమాలు, కేంద్రప్రభుత్వ శాఖలలో ఏర్పరచిన హిందీ విభాగాలు వాటికి కోట్లకు కోట్ల కేటాయింపులు, వీటన్నిటి వల్ల హిందీ విస్తరణ బాగానే జరుగుతున్నది. కానీ, హిందీయేతర రాష్ట్రాల నుంచి అంతర్జాతీయ విద్య, ఉపాధులను అన్వేషించేవారు అధికంగా ఉండడం, అందుకు అవసరమైన పునాది విద్యావనరులు కూడా ఆయా రాష్ట్రాలలో విస్తృతంగా ఉండడం కారణంగా, ఇంగ్లీషే ప్రధాన ఉపాధి సాధనంగా ఉంటున్నది. గ్లోబలైజేషన్ ప్రభావం కూడా తక్కువగా లేదు. స్వతంత్ర భారతదేశంలో ఇంగ్లీషుకు ఉన్న తటస్థ లక్షణం, దానిని అందరూ ఆమోదించడానికి కారణం. ఉత్తరాది, దక్షిణాదికి నడుమ ఉన్న సాంస్కృతిక, సామాజిక అగాధం, రాజకీయంగా కూడా ఉన్న ప్రత్యేకతలు, హిందీ వ్యాప్తిని నిరోధిస్తున్నాయి. అట్లాగని, మునుపటి కంటె పెరిగిన వ్యాప్తిని కాదనలేము. హిందీ భాషా ఉత్పత్తులకు, హిందీ కార్పొరేట్లకు అనువైన వాతావరణం పెరుగుతూ వస్తోంది. ఎట్లాగైనా, హిందీకి పూర్తిగా ఆమోదం పొందగలిగితే, తమ జాతీయతా ప్రాజెక్టు మరొక మలుపు తిరుగుతుందని అమిత్ షా ఆశిస్తున్నారు. పోనీ, ఈ హిందీ వాదులకు ప్రజల హిందీ మీద గౌరవమా? లేదు. అనేక స్థానిక ప్రాకృత భాషలను చంపేస్తూ హిందీ విస్తరిస్తూ వస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చిన నాటికి ఉనికిలో ఉన్న మాగధి, అవధి, వ్రజ, బుందేల్ ఖండీ వంటి అనేక స్థానిక భాషలు క్రమంగా హిందీలోకి జీర్ణమయ్యాయి. పోనీ, మాండలికాలను, చరిత్రను తనలో కలుపుకున్న హిందీని ఇష్ట పడతారా? లేదు, స్వచ్ఛ, సంస్కృత భూయిష్ఠ హిందీ కావాలి. గాంధీ కానీ, నెహ్రూ కానీ కోరుకున్న హిందుస్థానీ వద్దు. ఇప్పుడు ఈ శ్రేణులకు బాలీవుడ్ మీద బాగా కోపంగా ఉన్నది ఎందుకో తెలుసునా? అక్కడ భారతీయ కుటుంబ విలువలు, ధార్మిక విలువలు శుష్కించిపోయాయుట, పైగా, అది హిందుస్థానీ ఎక్కువ వాడుతుంది కాబట్టి, దాని పేరు ఉర్దూవుడ్ అట. సాంస్కృతికంగా తమ సందేశాన్ని విస్తరింపజేయడానికి, హిందీ సినిమారంగం అడ్డుపడుతున్నదని, దాని నుంచి ఉర్దూను, ఆధునిక విలువలను తొలగించాలని సామాజిక మాధ్యమాలలో ఒక ఉద్యమమే నడుస్తున్నది. దక్షిణాది నుంచి ఇప్పుడు కొత్తగా మతం పుచ్చుకున్న పాన్ఇండియా సినిమాలు, తీవ్రజాతీయ వాదులకు బాగా నచ్చుతున్నాయి. అయితే, హిందీ సినిమాలు తెలుగులోకి డబ్ అయినా, తెలుగు సినిమాలు హిందీలోకి డబ్ అయినా, రెండు చోట్లా, తెలుగు ప్రత్యేకత మిగులుతూనే ఉన్నది, కొనసాగుతూనే ఉన్నది. ప్రాంతీయ పార్టీలను, సాంస్కృతిక వైవిధ్యాలను, అభిప్రాయ బాహుళ్యాన్ని తుడిచిపెట్టే ప్రాజెక్టులో భాగమే హిందీ విస్తరణ. ఒక భాషగా దాని మీద కోపం ఉండనక్కరలేదు. ఆధిపత్య భాషగా దాన్ని రుద్దుతున్న 'షా'ల మీదనే అభ్యంతరం!

## సేవ్ నల్లమల



పుడమి పసిడి దాచుకుందని
మరయంత్రాలతో
వసుధ ఒడిని చీల్చడానికి
వడివడిగా అడుగులేస్తుంటే
హక్కుల లెక్కలేయని అడ్డుకున్న
ఏకలవ్యులెందరో
ఎండుటాకులవుతున్నారు

మెతుకులకై చేతులతో
కాలుతున్న కడుపును
ప్రభాకరునికి పరిచయం చేయడానికి
కాలుష్యపు నగరానికి
గోసను నివేదిస్తు
చిక్కిశల్యమవుతున్న చెంచుబిడ్డలెందరో

సిరా మీదెందుకో కలానికి కనికరం
జాలిచూపిస్తు జాలువారుతుంది
శ్వేతపత్రాలపై నుదిటి రాతల్ని
శాశ్వతంగా రాయలనేమొ

ప్రకృతాకారాలు కావేమొ అవి
వృక్ష స్వేచ్ఛా స్వాతంత్ర్యానికి
ఆనవాళ్లేమొ

ఖనిజ సంపదనంత
కరములతో బందించాయి
పాపం పుడమి పురిటినొప్పులతొ
తొనకిసలాడుతున్న కన్నీళ్ళను
జలపాతాల రూపంలో జారవిడుస్తుంది

అక్కడక్కడ ఎండినచెట్లన్ని
ఎక్కిల్లు పుట్టేల ఏడుస్తున్నాయి
పదికాలలపాటు పచ్చటిచెట్లన్ని
పాడవుతాయని
లిపిలేని మనుషులం
లిఖించలేదేమొ నుదిటిపై
సంపూర్ణ ఆయుష్షు లేని శంభూకులం

**మీ అన్వేషి**

## గాయం పాడిన గేయం



ఉండుండీ ఒక్కసారీ
దుఃఖ దొంతరల్లోకి జారిపోతాను .
ఎప్పటికప్పుడు వ్యూహాలు పదును
పెట్టడం
కన్నీటిని చెక్కడం
సుఖమయ ప్రయాణాలుగా మల్చడం
లోతుగా జీవితాన్ని తరచిచూడటం
తడిమి చూడటం
ఒక లక్ష్యం వైపు దూసుకు పోవటం
నిరంతర శ్రమలోంచి దారుల్ని
వెలిగించటం
తృప్తిని ఆస్వాదిస్తూ అలా అడుగులు
సాగుతుంటాయి
నిద్రలేని రాత్రుల్ని
గాయం పాడిన గేయం ఓదార్చుతుంది
మౌన ప్రపంచంలోంచి లేచి
భావాలు భాషిల్లుతుంటాయి
ఇక్కడ విషాదమేమిటంటే
పరిగెత్తే వేగానికి
నన్ను నేను సమాధాన పరచుకోవడమే !

**–గవిడి శ్రీనివాస్,**

## ఈ క్రాప్ బుకింగ్ లో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే సహించేది లేదు:చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారిణి సరోజిని



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజా పాలన : ఈక్రాప్ బుకింగ్ లో, ఎవరు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, సహించే ప్రసక్తే లేదని చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిణి సరోజిని హెచ్చరించారు. చీరాల మండలం పిట్టు వారి పాలెం గ్రామంలో ఈక్రాప్ బుకింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరైతుకు సంక్షేమ పథకాలు అందాలంటే, ఈక్రాప్ నమోదు తప్పనిసరి అని, రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకుల దేనినని పేర్కొన్నారు.ఈ క్రాప్ నమోదు విషయమై, అంకిత భావంతో, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వ్యవసాయ సిబ్బంది కి సూచించారు.ఆర్ డి ఓ తో పాటు, తహసీల్దార్ ప్రభాకరరావు, వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఎంపీడీవో నిరంతరపర్యవేక్షణ అభినందనీయం: మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి మదన్ మోహన్ గుప్త



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : మండలపరిధిలోని సచివాలయ భవనాల నిర్మాణాలను, సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు పలు ప్రాంతాలను సందర్శించగా, నిరంతరం ఎంపీడీవో.నేతాజీ పర్యవేక్షిస్తున్నారని స్పష్టమైందని, ఎంపీడీవో నిరంతరపరిరక్షణ అభినందనీయమని, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి మదన్ మోహన్ గుప్త అన్నారు. చీరాల మండల పరిధిలోని, దేవాంగపురి సచివాలయాలను సందర్శించి, సచివాలయం భవనం, కమ్యూనిటీ, శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. సచివాలయం ద్వారా, ప్రజలకు అందుతున్న సేవలను, సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సచివాలయం ద్వారా, సుమారు 542 సేవలను అందిస్తోందని, సచివాలయ సేవలను పారదర్శకంగా, అవినీతి రహితంగా, వేగవంతంగా అందించాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఆదేశాలిస్తూ, పలు సూచనలు,సలహాలు అందజేశారు. కార్యక్రమంలో యం.పి.డి.ఓ నేతాజీ, విస్తరణ అధికారి బాపూజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మొదటి దశ రీ సర్వే పూర్తికి సిద్ధం



మచిలీపట్నం కలెక్టరేట్ :22 సెప్టెంబర్ ప్రజాపాలన: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం క్రింద 13వ నోటిఫికేషన్ జారీ అనంతరం ఫైనల్ ఆర్ఓఆర్ ఇచ్చేందుకు 40 రోజులు ఉన్న గడువును కేవలం 2 రోజులకేతగ్గిస్తూ ప్రభుత్వం మార్పులు చేసిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ చెప్పారు.గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ సెక్రటరీయేట్ నుంచి నిర్వహించినవీడియో కాన్ఫరెన్సులో కృష్ణా జిల్లా నుండి కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్మహేష్ కుమార్ రావిరాల పాల్గొన్నారు. కూడా జారీ చేసేఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ మాట్లాడుతూ రీ సర్వే పనులువేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ నిబంధనల్లో ఫైనల్ ఆర్ ఆర్ ప్రకటించే గడువును 40 రోజుల నుంచి కేవలం 2 రోజులకు కుదించమన్నారు. 13 నోటిఫికేషన్ జారీ చేసిన గ్రామాలకు వెను వెంటనే ఫైనల్ ఆర్ఓఆర్ పరిస్థితిని తీసుకువచ్చామన్నారు. అందువల్ల జిల్లాలో సర్వే పూర్తయి పెండింగ్ లో ఉన్న గ్రామాలకు 13వ నోటిఫికేషన్ వెంటనే జారీ చేసి ఫైనల్ ఆర్ ఓఆర్ కూడా విడుదల చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అక్టోబర్ 2న లాంఛనంగా రీ సర్వే ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మతో మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం క్రింద అక్టోబర్ 2 నాటికి మొదటి దశ క్రింద 100 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఫైనల్ ఆర్ఓఆర్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఇప్పటి వరకు 40 గ్రామాలకు 13వ నోటిఫికేషన్ జారీ చేసి ఫైనల్ ఆర్ ఓఆర్ కూడా జారీ చేశామని జాయింట్ కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చెప్పారు. అలాగే మరో 39 గ్రామాలకు కేవలం 13వ నోటిఫికేషన్ జారీ చేశామని, ప్రభుత్వ నిబంధనలు రావడంతో ఇక ఆ గ్రామాలకు ఫైనల్ ఆర్ ఓఆర్ జారీ చేస్తామన్నారు. అలాగే మరో 21 గ్రామాలకు వచ్చే 2 రోజుల్లో 13వ నోటిఫికేషన్ జారీ చేసి ఆపై ఫైనల్ ఆర్ఓఆర్ కూడా విడుదల చేస్తామన్నారు. అక్టోబర్ 2వ తేది సిఎంతో మొదటి విడతపై రీ సర్వే ప్రక్రియపూర్తి చేసేందుకు జిల్లా సిద్ధంగా ఉందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో సిపివో శ్రీలత, హౌసింగ్ ఇన్చార్జి డిడి శ్రీధర్, జిల్లా సర్వే అధికారి గోపాలరాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్చడం ద్వారా ఎన్టీఆర్ సంపాదించిన కీర్తిని చెరిపివేయలేరు





కారంపూడి...సెప్టెంబర్22...ప్రజాపాలన... ప్రతినిధి :ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మండల టీడీపీ నాయకులు అన్నారు.గురువారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక అయిన నందమూరి తారక రామారావు పేరును తొలగించి వైఎస్సార్ పేరు పెట్టడం సంస్కార హీనమైన చర్య అని అన్నారు.టీడీపీ హయాంలో నిర్మించిన హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చే బదులు మీరు కొత్తగా నిర్మించి మీ నాయకుడు పేరు పెట్టుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు కదా అని ప్రశ్నించారు.రాష్ట్రం లో అక్రమాలు అరాచకాలతో వైసీపీ నాయకులు చేస్తున్న దోపిడీ నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఇలాంటి పనులు చేస్తున్నారు అని అన్నారు.ఇప్పటికైనా తీరు మార్చుకుని ఎన్టీఆర్ పేరును మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి అని అన్నారు.లేకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టి మీకు బుద్ధి చెప్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ,రబ్బానీ, నాగేశ్వరరావు, బాలు నాయక్, పేరయ్య, బాపనయ్య, గమిడి.పూర్ణచంద్రరావు, మల్లయ్య, నన్నేసా,జానీ భాష, కోటేశ్వరరావు, టి హెచ్ ఎలక్ట్రిషన్ జానీ కర్నాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పోటీలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి.- బాపట్లజిల్లా డిఈఓ.,పి.వి.జె. రామారావు



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజా పాలన : విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు, ప్రతిభ పోటీలు తోడ్పడతాయని, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ మున్సిపల్ హై స్కూల్ నందు, జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీల ప్రారంభోత్సవానికి, ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొం దించేం దుకు, ప్రభుత్వం ఎన్నో పరీక్షలను, వైజ్ఞానిక ప్రదర్శనలను, నిర్వహిస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు గమనించి, అన్నింటిలోనూ పాల్గొనేలా చేసి, వారి ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు.అంతరిక్ష వారోత్సవాలను,ప్రతి సంవత్సరం భారత అంతరిక్ష పరిశోధ నా సంస్థ మరియు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ వారు నిర్వహిస్తూ ఉంటారని, ఇలాంటి ప్రతిభ పోటీల ద్వారా, పిల్లలలో అంతరిక్ష పరిజ్ఞానం పట్ల, అభిరుచిని పెంపొందించేందుకు, కృషి చేయడం అభినందనీయమని అన్నారు.అనంతరం ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమం లో విజేతలు గా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పవని భానుచంద్రమూర్తి, మండల విద్యా శాఖ అధికారి డి.నాగేశ్వరరావు ,గీతా సంస్థ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ ,ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణ మోహన్ రావు, ఉపాధ్యాయులు షబ్బీర్, రాజేశ్వరి, పి.సుజాత, యల్లమందేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలా నాగభూషణం భౌతిక కాయానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



వత్సవాయి సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: వ త్సవాయి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వత్సవాయి గ్రామ మాజీ ఉపసర్పంచ్, జ గ్గయ్యపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ పోలా నాగభూ షణం అనారోగ్య కారణంగా మరణించారు వారి భౌ తికకాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసన సభ సభ్యులు సామినేని ఉదయభాను సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఉదయభాను ఆయనను గుర్తు చేసుకుంటూ వత్సవా యి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పోలా నాగభూషణం సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు,ఆయన అ కస్మికంగా మరణించడం బాధాకరం అని,వారికుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అ నంతరం పోలా అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు జగన్ నియంతృత్వపోకడలకు నిదర్శనం: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో,ఎన్టీఆర్ పేరు తొలగించి, వైయస్ పేరు పెట్టుకోవడానికి వైసిపి ప్రభు త్వం సిగ్గుపడాలని, తెలుగుదేశంపార్టీ బాపట్లపార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడాన్ని ఆయన ఖండించారు.ఈ మేరకు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినవ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేరు తొలగించినంతమాత్రాన, ప్రజల గుండెల్లో నుంచి ఎన్టీఆర్ ముద్రను తొలగించలేరన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందని మండిపడ్డారు. ఇలాంటి ఆలోచనలు చేస్తూ దుష్ట సంప్రదాయానికి తెరతీయవద్దని, సీఎం జగన్ భవిష్యత్తులో బాధపడాల్సివస్తుందని హెచ్చరించారు. ఎన్టీఆర్ పేరు మార్పుచేయాలని చూడడం చాలా దుర్మార్గమన్నారు.గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పథకాలకు పనులకు తమపేరుతో స్టిక్కర్లు వేసుకోవడం జగన్మోహన్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనం అన్నారు. వైద్య విద్యకు ప్రత్యేక వర్సిటీ ఉండాలనే సంకల్పంతో, 1986లో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. హెల్త్ యూనివర్శిటి భారతదేశంలో తొలిసారి స్థాపించిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు.తొలినాళ్లలో ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఛాన్సలర్ గా కొనసాగారని తెలిపారు. ఎన్టీఆర్ మరణానంతరం, 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని వివరించారు.హెల్త్ వర్సిటీకి వైఎస్ఆర్కు సంబంధం ఏంటి..?,హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తే ఊరుకునేది లేదన్నారు. హార్టికల్చర్ యూనివర్శిటీకి, కడప జిల్లా కు వైయస్.పేరుపెట్టినా 2014-19 లో అధికారంలోఉన్న తెలుగుదేశంప్రభుత్వం ఏనాడు ఆపేర్లను తొలగించాలని చూడలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్పార్టీ హయాంలో పనిచేసిన ముఖ్యమంత్రుల విగ్రహాలు, వారిపేర్లతో పార్కులు, ఏర్పాటుచేసిన చరిత్ర చంద్రబాబు నాయుడిదన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నవ్యక్తి హుందాగా వ్యవహరించాలన్నారు.ఎన్టీఆర్పేరు తొలగించాలన్న జగన్ నియంతృత్వపోకడలకు, ప్రజలు బుద్ధి చెప్ప డం ఖాయమన్నారు.వైసిపి ప్రభుత్వం పిచ్చిఆలోచనలు మానుకుని వర్సిటీకి ఎన్టీఆర్పేరు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా జగన్ అవినీతిపై ప్రజా ఉద్యమం చేపడుతాం.- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమం చేపడుతామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం అసెంబ్లీ సమీపంలోని ట్రాఫిక్ పీఎస్ వద్ద సహజ వనరుల దోపీడీపై, తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మీడియాతో మాట్లాడారు. మూడేళ్లలో జగన్ రూ.2 లక్షల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. లేపాక్షి భూములను జగన్ కుటుంబం కబ్జా చేస్తే, ఖాళీ స్థలాలను వైసిపి ల్యాండ్ మాఫియా కబ్జా చేస్తోందన్నారు. జగన్ రెడ్డి స్కాం రెడ్డి గా మారి, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని ధ్వజమెత్తారు. భూ, ఇసుక, మద్యం, మైన్స్, బియ్యం దోపిడీకి వైకాపానేతలు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ నాయకులు ఇసు కను అక్రమంగా విక్రయిస్తూ, దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మద్య నిషేధం అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి జే బ్రాండ్స్ తో పేదల రక్తం తాగుతున్నారని పేర్కొన్నారు.మైనింగ్ మాఫియా డాన్ గా జగన్ రెడ్డి ఉంటే, వైసీపీ నేతలు రేషన్ బియ్యం కొట్టే స్తున్నారని విమర్శించారు. ఎర్ర చందనాన్ని వైకాపా నేతలు ఏటిఎంగా మార్చుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంపదను కోల్లగొ డుతూ అక్రమ సంపాదనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలు అకృత్యాలపై ప్రజలు తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైందన్నారు. తొలుత జగన్ వాకిట్లో గంజాయి చెట్లు, సెంటు భూమి పేరుతో ప్రజాధనం లూటీ అంటూ ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు.

# ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు తొలగింపుపై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు



పర్చూరు, సెప్టెంబర్ 22, ప్రజా పాలన : విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడంపై తెలుగు తమ్ముళు భగ్గుమన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా పార్లమెంటుఉపాధ్యక్షులు తొండవు. ఆదినారాయణ మాట్లాడుతూ, ఎన్టీఆర్ పేరుతొలగిస్తూ, సీఎం జగన్ నిర్ణయం తీసుకోవడం, తనపతనా న్ని తానేకోరి తెచ్చుకుంటున్నా డన్నారు. కార్యక్రమంలో కావేపల్లి హరిబాబు, మండలపార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, తొండవు ఆదినారా యణ, కామినేని జనార్ధన్, మిన్నెకంటి రవి, బొబ్బేపల్లి సాంబయ్య, శానంపూడి చిరంజీవి, పెంటేల శ్రీనివాసరావు, కోటి, కోనంకి మణి, చట్టి తులసిరామ్, విభిన్న ప్రతిభావం తులు అశోక్, మార్తాసుబ్బారావు, ఏసుపాదం, తమ్ములూరిశివ తదితరులు పాల్గొన్నారు.

– పర్చూరులో రాస్తారోకో...ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు, పర్చూరు బొమ్మలసెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కూడలిలో రాస్తా రోకో నిర్వహించారు. జోహార్ ఎన్టీఆర్...సీఎం డాన్ డాన్ అంటూ. నినాదాలు చేశారు.వైసిపి ప్రభుత్వ తీరుపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశా రు.జగన్ తక్షణమే తననిర్ణయాన్ని మార్చుకోవాలని, ఎన్టీఆర్పేరుని కొనసాగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పర్చూరు మండలసెక్రె టరీ కొరటాల.సురేష్, శ్రీనివాసరావు, కొల్ల.శీను(ఫ్యాక్టరీ) సమీరు, అగ్నిగుండాల కృష్ణ, శ్రీరామ్ సుబ్బారావు, కొనగంటి.శివ, ఉప్పుటూరు. హుస్సేన్, రామకృష్ణ, గోరంట్ల, బుచ్చయ్య, షేక్ గౌస్, పెట్రపాల్, కట్టెంపూడి.డేవిడ్, డి.కిరణ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

– కారంచేడు మండలం దగ్గుబాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

కారంచేడు మండలం దగ్గుబాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని జగన్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, నాయకులు సుబ్బారావు, సురేంద్ర, నాగరాజు, కట్టా రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం




చీరాల, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం. కొండయ్య అన్నారు. విజయవాడలో జరుగుతున్న బి.సి.సాధికారత సభలో, టిడిపి చీరాల ఇన్చార్జి కొండయ్య పాల్గొన్నారు. సభలో చీరాల ఇన్చార్జి కొండయ్య మాట్లాడుతూ, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని, వైసీపీ పాలనలో బీసీలను అణగద్రొక్కారన్నారు. ప్రాధాన్యత లేని, నిధులు లేని, మొక్కుబడి పదవులను ఇచ్చి, బీసీలకు ఏదో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామంటూ, వైసీపీ ప్రభుత్వం ప్రచారం చేసుకోవటం హాస్యాస్పదమన్నారు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వంతోనే బీసీల అభివృద్ధి, అభ్యున్నతి సాధ్యపడుతుందన్న ఆత్మవిశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు టిడిపి ప్రజాప్రతినిధులు, టిడిపి నేతలు సమావేశానికి హాజరయ్యారు.

# నిబంధనలకు తిలోదకాలిస్తున్న బిర్యానీ పాయింట్లు

## మచిలీపట్నంలో ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న బిర్యానీ పాయింట్లు

## నామమాత్రంగా పని చేస్తున్న ఫుడ్ ఆఫీసర్లు



మచిలీపట్నం :22 సెప్టెంబర్ ప్రజాపాలన: మచిలీపట్నం గురువారం ఒకప్పుడు మచిలీపట్నం అంటే గుర్తుకు వచ్చేది బందరు మిఠాయి బందర్ లడ్డు కానీ ఇపుడు బిర్యానీ కూడా ఫేమస్. మచిలీపట్నం ప్రజలు బిర్యానీ ప్రియులు అని తెలుస్తుంది ఎందుకు అనుకుంటున్నారా బందర్ లో ప్రతి గల్లీకి ఒకటి బిర్యానీ పాయింట్ చూసి హావక్ అవాల్సిందే ప్రపంచ ప్రసిద్ధి పొందిన హైదరాబాద్ బిర్యానీ కి కూడా ఇన్ని బిర్యానీ పాయింట్లు ఉండేవేమో ! నాణ్యతను తిలోదకాలు ఇస్తున్న బిర్యానీ పాయింట్లు. కొరవాడిన అధికారుల పర్యవేక్షణ. అధికారుల పర్యవేక్షణ కొరవడటం తో ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్న బిర్యానీ పాయింట్లు.కాక నూనె , యసేన్స్, అధిక మోతాదులో వాడుతున్నారు ఈ విషయం తెలియక బిర్యానీ ప్రియులు కొనుగోలు చేస్తున్నారు వీటిని తిన్న తర్వాత ఆస్పత్రి పాలవుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా బిర్యానీ పాయింట్లు వెలుస్తున్నాయి బిర్యానీ వంటకాలు లో చనిపోయిన కోళ్లను సైతం వినియోగిస్తున్నారని సమాచారం రెస్టారెంట్ లో స్టాటర్స్ తిన్న తరువాత చేయి కూడా ఎర్రగా మారటం ఆర్చర్యం కలిగిస్తుంది దమ్ బిర్యాని 100 రూ రోస్ట్ బిర్యాని 110 అతి తక్కువ ధరలు అందుబాటులో ఉండటం వలన బిర్యాని నీ సామాన్య పేద ,మధ్య తరగతి ప్రజలు తింటున్నారు మచిలీపట్నం లో కొంతమంది ప్రతి రోజు తింటున్న దాఖలాలు కూడా లేకపోలేదు ఇదే అదునుగా బిర్యానీ పాయింట్లు ప్రజల బలహీనతలను క్యాష్ చేసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేసిన కాక నూనె, యసేన్స్, మసాలా సైతం మచిలీపట్నంలో సుమారు రోజుకి 5,10 టన్నుల పైనే బిర్యాని వాడుతున్నారు అంటే అతిశయోక్తి లేదు బిర్యానీ లో వాడే రసాయన కలర్లు ప్రజలకు లేనిపోని కొత్త రోగాలను క్యాన్సర్ లాంటి వ్యాధులను తెచ్చిపెడుతున్నాయి అని వైద్యులు అంటున్నారు ఇంత తంతు జరుగుతున్నా దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న బిర్యాని పాయింట్ లను కనీసం తనిఖీ చేయకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. నగరం లో ఉన్న బిర్యానీ పాయింట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నయి అని లుకలుకలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యంతో చేలాగతమడుతున్న బిర్యాని పాయింట్ లను నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని బిర్యాని ప్రియులు కోరుకుంటున్నారు.

## సమస్యల పరిష్కారానికై గడప గడపకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు మండలం చిట్టాపురం సచివాలయం పరిధిలోని చిట్టాపురం, పొనుగొంటోరిపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకొని వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధి ని ప్రజలకు వివరిస్తూ, అలాగే గ్రామంలోని ప్రజలకు ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహిళా అధ్యక్షురాలు ప్రొఫెసర్ కె.మధులత జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎన్. డి.ఆర్.పి.ఎస్ నాయకులు



అమలాపురం (ప్రజాపాలన):జాతీయ దళిత రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం వాల్మీకి మహిళా అధ్యక్షురాలు ప్రొఫెసర్ కె.మధులత పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఎన్. డి.ఆర్.పి.ఎస్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆమె పుట్టినరోజు సందర్భంగా గురువారంఅమలాపురం భారీ కేకే ను కట్ చేశారు. ఈ సందర్భంగాజాతీయ అధ్యక్షులు డాక్టర్.ఇ.బి స్వామి,జాతీయ చైర్మన్ డాక్టర్ దయానందరావు ,జాతీయ జనరల్ సెక్రెటరీ ప్రసంగి జాతీయ మహిళా అధ్యక్షురాలు ప్రసన్న ,జాతీయ సెక్రెటరీ అమూలేష్ గౌడ్ ,బీసీ మహిళ అధ్యక్షురాలు లలితా రాణి, ఎస్సీ మహిళా అధ్యక్షురాలు నిధిని లక్ష్మీ ,మహిళ సెక్రెటరీ మాదవి తదితరులు ఆమె కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన జీవ ఆంజనేయులు



వినుకొండ సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): మండలం లోని గోనుగుంట్లవారిపాలేం పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి వీరబోయిన బాలయ్య గృహం అగ్ని కి ఆహుతి అయింది,ఈ అగ్ని ప్రమాదంలో బాలయ్య ఇంట్లో ఉన్న సామానులు, బంగారపు వస్తువులు,నగదు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిపోయారు, సమాచారం తెలుసుకున్న శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంస్థ వెంటనే స్పందించి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ వి ఆంజనేయులు బాలయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని, బియ్యం, బట్టలు, వంట సామానులు బాలయ్య కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: జిల్లా కలెక్టరు విజయకృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్:22 :సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరు ఛాంబర్లో ఆమె సమావేశం నిర్వహించారు.మానవవనరుల అభివృద్ధికి అధికారులు సమగ్ర ప్రణాళికతో కృషిచేయాలని కలెక్టరు విజయకృష్ణన్ చెప్పారు. పోషణ లోపంతో బాధపడుతున్న మహిళలు బాపట్ల జిల్లాలో 48 శాతం నమోదు కావడంపై ఆమె ఆరా తీశారు. బలవర్ధకమైన ఆహారాన్ని పంపిణీ చేస్తున్నప్పటికి పురోగతి లేకపోవడంపై అధికారులను నిలదీశారు. 46 శాతం మాతృశిశు మరణాలు ఉండడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వాటి నివారణపై అధికారులు దృష్టిసారించాలన్నారు. 17 నుంచి 19 సంవత్సరాల యువతులలో 70 శాతం పోషణ లోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. పోషణలోపం నివారణకు చర్యలు తీసుకోవాలని, బాలికలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రసూతి నమోదులో 66 శాతం మహిళలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. మహిళల అభ్యున్నతి కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో అక్షరాస్యత పెరగడానికి అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. 96.6 శాతం అక్షరాస్యత నమోదు కాగా మిగిలిన బాలలు బడి బయట ఉండడం సరికాదన్నారు. ఇంటర్మీడియట్ విద్య 32 శాతం ఉండగా, వయోజన విద్య 78 శాతం ఉండడంపై ఆమె ఆరా తీశారు. అక్షరాస్యత శాతం జిల్లాలో మరింత పెరగడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని అధికారులకు సూచించారు.బాలికల అక్రమరవాణ పూర్తి స్థాయిలో అరికట్టాలని కలెక్టరు విజయకృష్ణన్ చెప్పారు. జిల్లాలో 10 కేసులు నమోదు కాగా నలుగురు బాలికల ఆచూకి తెలియకపోవడంపై ఆమె ఆరా తీశారు. బాలికలు తప్పిపోతున్న కేసులపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో 76 శాతం నమోదైన మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. జిల్లాలో పక్కా గృహాల సంఖ్య నూరు శాతానికి చేరుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలో నేటికి తాటాకు ఇండ్లలో నివాసం ఉండడంపై క్షేత్రపరిశీలన చేయాలన్నారు. 60.03 శాతం సురక్షిత త్రాగు నీరు సరఫరా నూరు శాతానికి చేరుకోవాలన్నారు. ప్రతి ఇంటికి నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార ఉత్పత్తులు లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంటల సాగు మరింత పెరగాలని, వ్యవసాయంలో నైట్రోజన్ వాడకం తగ్గించాలన్నారు. 4.75 లక్షల గృహాలలో 3.25 లక్షల గృహాలకే బ్యాంకు ఖాతాలు ఉన్నాయని నూరుశాతానికి చేరుకోవాలన్నారు. అటవీ సంపద వృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సి.పి.ఓ జి.భరత్, గృహనిర్మాణ శాఖ పి.డి వై.శంకర్ నాయక్, వైద్యఆరోగ్య శాఖ ఇన్చార్జి అధికారి డా. వెంకటేశ్వర్లు, ఐ.సి.డి.ఎస్ పి.డి శైలజ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఇ విద్యాసాగర్, ఎల్.డి.ఎమ్ ప్రేమ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి మర్యాదపూర్వకంగా జిల్లా పంచాయతీ కార్యదర్శిలు



అమలాపురం (ప్రజా పాలన): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. కృష్ణకుమారి మర్యాదపూర్వకంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరుపున గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు..జిల్లాలో పంచాయతీ కార్యదర్శి ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చి తమ యొక్క సహకారం అసోసియేషన్ కి అందించవలసినదిగా కోరారు.విషయమై డి. జి. పి.ఓ స్పందిస్తూ తమ యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు పంచాయతీ కార్యదర్శులు సంఘమునకు అందిస్తానని,అందరూ కలిసి ఏమైనా సమస్యలు ఉంటే సానుకూలంగా పరిష్కరించుకుంటూ మన గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించు పోవాల్సింది ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం తరఫున డి.జి.పి.ఓ సత్కరించడం జరిగినది.డి.జి. పి ఆధ్వర్యంలో జిల్లా సంఘం అధ్యక్షులు మరియు జనరల్ సెక్రటరీలను సత్కరించరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.ఎస్.ఎస్ సూరపరాజు , జిల్లా జనరల్ సెక్రటరీ ఎన్.సాయిరాం , జిల్లా సంఘం నాయకులు శరభ రాజు , అబ్బాస్ , రాజ్ మోహన్ , వాసు , సత్తి బాబు , నారాయణ రావు , పవన్ కుమార్ , దుర్గ శ్రీను ,రాజా , బుల్లి సూరన్న , సత్యనారాయణ , శ్రీనివాస్ ,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండించిన తెదేపా నాయకులు

వీరులపాడు సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించడాన్ని తెదేపా నాయ కులు తీవ్రంగా ఖండించారు.డాక్టర్ వైఎస్ఆర్ పేరు పె ట్టడాన్ని నిరసిస్తూ జీ వో కాపీలను తగలబెట్టారు. ఈ విషయమై తెదేపా నాయకులు మాట్లాడుతూ.ఎన్టీ రామారావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవస రం లేదు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఆయన్ని గౌరవిస్తారన్నారుఆయన రాజకీయ ప్రవేశం ఒక చరిత్ర ఆయన ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమా లను అభివృద్ధి కార్యక్రమాల్ని అమలుచేశారు.ము ఖ్యంగా వైద్య విద్యా రంగంలో పెను మార్పులు తీసు కువచ్చిన మహానేత ఎన్టీ రామారావు ప్రైవేటు వైద్య కళాశాలలు అన్నీ ఒక యూనివర్సిటీ క్రిందకు తీసుకు రావాలని ఒక మహా సంకల్పం తో పని చేసి కార్యరూ పంలోకి తీసుకువచ్చారన్నారుఅటువంటి మహాను భావుడి పేరు మార్చి ఇవాళ వైయస్సార్ పేరు పెట్టడం చాలా దారుణం అన్నారుమహానుభావుడి పేరు మా ర్చడం చాలా దారుణం ఇది తెలుగు రాష్ట్ర ప్రజలను అవమానించినట్టే అన్నారుతప్పకుండా రాబోవు ఎ న్నికల్లో మీ కు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు అధికారం లోకి రాబోయేది తెలుగుదేశం పార్టీనే రాగానే తిరిగి ఆయన పేరు మళ్ళీ హెల్త్ యూనివర్సిటీ కి పెడతా మని తెలియచేశారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు పై తెదేపా నాయకులు నిరాహార దీక్ష



నందిగామ సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీని పేరు మార్చడం పై తెదేపా నేతలు బగ్గుమన్నారు ఈ పేరు తొలగింపును నిరసి స్తూ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఉ పాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు 24 గంటల నిరా హార దీక్ష చేపట్టారు ఈ దీక్షకి మాజీ ఎమ్మెల్యే తంగిరా ల సౌమ్య సంఘీభావం ప్రకటించారు.

## మాజీ ఎంపీపీ గోడపాటి శ్రీనివాసరావు తల్లి దశదిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 22ప్రజాపాలన ప్రతినిధి: ముండ్లపాడు గ్రామ మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివా సరావు తల్లి ఇటీవల కాలం చేశారు గురువారం ఆమె యొక్క దశదిన కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్య క్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భానుపాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయులు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయువజన నా యకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ త దితరులు పాల్గొన్నారు.

## యాచకులకు భోజన ప్లేట్లు,పండ్లు పంపిణీ



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్:22.:దేవాలయాల వద్ద బిక్షాటన చేసుకునే వారికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తమ వంతు చేయూతను అందించడం సంతోషంగా ఉందని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. గురువారం ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు పూర్తి సహకారంతో పట్టణంలోని సాయిబాబా దేవాలయం,శివాలయం దేవాలయం వద్ద బిక్షాటన చేసుకునే యచకులకు భోజనం ప్లేట్లు,పండ్లు పంపిణీ చేశామన్నారు.ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరి సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. పేదలను అదుకునేందుకు ప్రతి ఒక్కరూ కూడా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కందెపు శ్రీకాంత్,రెడ్డి సుబ్బారావు,కార్యదర్శి బత్తుల సురేష్,సంయుక్త కార్యదర్శి నల్లపాటి కిషోర్,ట్రెజరర్ సువర్ణ రాజు,సభ్యులు నర్రా గోపి,జంగం దాసు,చల్లా శ్రీకాంత్,యాసం రాజా రమేష్,బక్క దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారునికి అండగా నిలిచిన జనసైనికులు



నరసాపురం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :పాము కాటుకు గురై కాలును పోగొట్టుకొని ఉపాధి కోల్పోయిన మత్స్యకారుని కుటుంబానికి మెగా అభిమానులు, జన సైనికులు అండగా నిలిచారు. ఆచంట నియోజకవర్గంలోని పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన మత్స్యకార సామాజికవర్గానికి చెందిన జనసైనికుడు మల్లాడి దుర్గా ప్రసాద్ పది నెలల క్రితం వేటకు వెళ్ళగా ప్రమాదకరమైన రక్త పింజర పాము కాటుకు గురయ్యారు. పాముకాటు కారణంగా కాలు కుళ్లిపోయి వేటకు వెళ్లలేని పరిస్థితి కారణంగా దుర్గాప్రసాద్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన పరిస్థితి తెలుసుకున్న గ్రామానికి చెందిన మెగా అభిమాని, జనసేన పార్టీ నాయకులు దార్లంక మారుతి, ఆయన మిత్రుడు సిద్దూలు జనసేన ఎన్నారై విభాగం ద్వారా సేకరించిన లక్ష రూపాయల విరాళాన్ని గురువారం పట్టణంలోని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ కార్యాలయంలో మెగా అభిమానులు, జనసేన పార్టీ నాయకుల సమక్షంలో పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు కోపల్లె శ్రీనివాస్ చేతుల మీదుగా మల్లాడి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసేన పార్టీ నాయకులు ఆకన చంద్రశేఖర్, తులా రామలింగేశ్వరవు, పొలిశెట్టి సాంబ, కొణిదెల శ్రీనివాస్, పులపర్తి వెంకటసుబ్బారావు, ముక్కు గిరి, బళ్ళ సత్తిబాబు, పిల్లా శ్రీహరి, గ్రంధి నాని, యాతం మహేష్, గణేశ్న శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పైప్ లైన్ పనులు వెంటనే నిలుపుదల చేయాలి....



శ్రీకాకుళం జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: : రైతులు అనుమతి లేకుండా నిర్మిస్తున్న గ్యాస్ పైప్ లైన్ పనులునిలుపుదలచేయాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లాప్రధానకార్యదర్శి గంగరాపుసింహాచలం,రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగంగరాపుఈశ్వరమ్మసిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు బైవిరిక్రిష్ణమూర్తిడిమాండ్ చేసారు. ఈరోజుశ్రీకాకుళం గెయిల్ సీఫ్ మేనేజర్సైట్ఇన్చార్జి ,)వారికార్యలయంవద్ద గ్యాస్ పైపులైన్ బాదితుల సంఘంఆద్వర్యంలో ధర్నాజరిగిందిముందుగాఅరసవిల్లిజంక్సన్ నుండి గెయిల్ కార్యాలయంవరకుబాదిత రైతులుప్రదర్శన నిర్వహించడం జరిగిందిఅనంతరం గెయిల్ సీఫ్ మేనేజర్ వారికివినతిపత్రం అందజేయడమైనది. ఈసందర్బంగా వారుమాట్లాడుతూ ఈపైలైన్మన జిల్లాలో12 మండలాలలోని 99 గ్రామాలకుచెందిన 600 మంది నష్టపోతున్నారని వారన్నారు ,రైతుల అంగీకారంలేకుండా విలువైన రైతులభూములను అత్యంతతక్కువధర చెల్లించడం అన్యాయమన్నారు .రైతులుకోల్పోతున్న భూములకుచెట్ల కు ,పంటలకు పరిహారంచెల్లించడంలోశాస్త్రీయమైనపద్దతి అనుసరించాలని వారన్నారు మార్కెట్ విలువపేరుతో రిజస్టేషన్విలువనులెక్కిస్తున్నారుదీనివలనరైతులుతీవ్రంగానస్టపోతున్నిరు. 60అడుగుల వెడల్ప పొలాలుత వ్విపంటలు నాశనంచెస్తున్నారు. కాబట్టీ పంటలకు ,చెట్లకు ప్రభుత్వ భూములుసాగుచేసుకుంటున్న రైతులకునష్టపరిహారం చెల్లించాలనిడిమాండ చెసారు. ఏకపక్షంగానిర్మిస్తున్నపైపులైను పనులు వెంటనేనిలుపుదలచేయాలని వారన్నారు. అత్యాంత ప్రమాదకరమైన ఈపైపులైన్స ముద్రపువడ్డుకు మార్చాలనికోరారు లేనిపక్షంలోవేసిన పైపులైన్లను ైతులేతొలగిస్తారని వారుహెచ్చరించారు. ఈధర్న కార్యక్రమానిమందన నుండి12మండలానుండిరైతులుపెద్ద ఎత్తునపాల్గోన్నారు, గ్యాస్ పైపులైన్ భూబాదితుల సంఘం నాయకులు బగ్గురాజారావు ,రైతుసంఘంజిల్లాసహాయకార్యదర్శి పొందూరుచందరావు ,చల్లజయరాం

## అందరికీ అన్నీ సంక్షేమ పథకాలు వస్తున్నాయా లేదా అని తెలుసుకుంటున్న వెలంపల్లి..



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ. కార్పొరేటర్ బండి పుణ్యశీల 34వ డివిజన్లో గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని కేదారేశ్వర పేట 3వ లైను, ఫకిరయ్యా వీధి, తదితర ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజలు వద్దకు వెళుతున్నాంఅన్నారు. ఖుద్దుస్ నగర్ రైల్వే స్థలాలలో వున్న 44 ఇళ్లకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తాం అన్నారు. అందరికీ అన్నీ సంక్షేమ పథకాలు ఇవ్వడంజరుగుతుందన్నారుసచివాలయం వ్యవస్థ అందరికీఅందుబాటులోవుందన్నారు. ఒక ఎమ్మెల్యే గా గెలవలేని లోకేష్ జగన్ పై సవాలు విసరడం సిగ్గు చేటు అన్నారుదేశంలో నే మంచి పేరు వున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ రాష్ట్రంలో విలువలేని వ్యక్తి నారా లోకేష్ అన్నారు. తండ్రి నీ అడ్డుపెట్టుకొని మంత్రి చేసిన వ్యక్తి లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి..,34వ డివిజన్ కార్పొరేటర్... ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశిల డివిజన్ నాయకులు కార్యకర్తలు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,వివిధ కార్పొరేషన్లచేర్మెన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీస్ మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## డివిజన్లో ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన కార్పొరేటర్ అప్పాజీ రావు..



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: అజాధి కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు, పార్టీనాయకులు ,సచివాలయం సిబ్బంది. శిల్పాశ్రమం వీధిలోని ఖాళీ స్థలంలో పెరిగిన చెట్లు మరియు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. తరువాతప్రజల వద్దకు వెళ్లి పారిశుద్ధ్య సేవలు ఆరా తీశారు. తడి పొడి చెత్తను వేరుగా ఇస్తున్నారా..?లేదా..? సిబ్బంది సక్రమంగా వస్తున్నారా..?అంటూ ప్రజలను కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా. కార్పొరేటర్ అప్పాజీరావు మాట్లాడుతూ..చెత్తను రోడ్లపైన డ్రైన్ లైను వేయవద్దని కోరారు. పారిశుద్ధ్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం నగరపాలక సంస్థ ఎన్ని చర్యలు తీసుకున్న ప్రజలు తోడ్పాటు కూడా ఎంతో అవసరం అన్నారు. చెత్త సేకరణ అన్నది నిరంతర ప్రక్రియ అని ప్రజల్లో కూడా మార్పు వచ్చినప్పుడే ఆశించిన ఫలితం ఉంటుందన్నారు. చెత్తను రోడ్లపైన డ్రైన్లో వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు. గురుమహంతు మహేష్, పడాల చిన్నా, హర్ష, చందూ, జిల్లెళ్ల రామారావు, ముదిలి శ్రీను, కుందూరు సుబ్బారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను, సానిటరీ సెక్రెటరీ ప్రీతి,మరియు నారాయణ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులతో పీఎఫ్ఐకు లింక్..100 మంది అరెస్ట్




న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా రాజకీయ పార్టీ ఉగ్ర బాగోతం గురువారం వెలుగుచూసింది. దేశంలోని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయ జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ), ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ గురువారం జరిపిన తాజా దాడుల్లో వెల్లడైంది. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడుతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఎన్ఐఏ,ఈడీ అధికారులు ఏకకాలంలో పలుచోట్ల ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో 10 రాష్ట్రాల్లో వివిధ నేరాలతో సంబంధాలున్న 100 మంది పీఎఫ్ఐ కార్యకర్తలను ఎన్ఐఏ,ఈడీ అధికారులు గురువారం అరెస్ట్ చేసింది. పీఎఫ్ఐ ఉగ్రవాద సంస్థలకు నిధులు ఇవ్వడం, శిక్షణ శిబిరాలు నిర్వహణ, ప్రజలను ఉగ్రవాద సంస్థల్లో చేర్పిందని ఎన్ఐఏ అధికారుల దర్యాప్తులో తేలింది. 200కు పైగా ఎన్ఐఏ అధికారులు ఏకకాలంలో దేశవ్యాప్తంగా పీఎఫ్ఐ కార్యాలయాలు, పలువురు కార్యకర్తల ఇళ్లపై దాడులు చేసి సోదాలు జరపగా పలు విషయాలు వెలుగుచూశాయి. మళప్పురం జిల్లా మంజేరిలోని పీఎఫ్ఐ పార్టీ ఛైర్మన్ ఒమా సలాం ఇంటితో సహా పలువురు ఆ పార్టీ కార్యకర్తల ఇళ్లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు జరిపారు. ఈ సోదాల సందర్భంగా పీఎఫ్ఐ కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేశారు. ఎన్ఐఏ, ఈడీ అధికారులు కేరళలోని 50 ప్రాంతాల్లో తమ పార్టీ నేతల ఇళ్లపై దాడులు చేశారని ఆ పార్టీ కేరళ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ చెప్పారు. మధురై, తేనీ, దిండిగుల్, రామనాథపురం, కడలూరు, తిరునల్వేలీ, టెంకాసీ ప్రాంతాల్లోని పీఎఫ్ఐ, ఎస్డీపీఐ కార్యకర్తల ఆస్తులపై బుధవారం రాత్రి ఎన్ఐఏ అధికారులు దాడులు చేశారు. కడలూరు పీఎఫ్ఐ అధినేత ప్యాజ్ అహ్మద్, మధురై జిల్లా కార్యదర్శి యాసర్ అరాఫత్ లను ఎన్ఐఏ అధికారులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలోని(%వశ్రీఖఅస్త్రుఖు%) నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు,గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో పీఎఫ్ఐ నేతలకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేసి, వారి అక్రమ కార్యకలాపాలపై దర్యాప్తు సాగిస్తోంది.

## రామన్నకి పాలతో అభిషేకం..

**రామన్న రాజ్యం మళ్లీ చంద్రన్నతోనే సాధ్యం.. జగన్ ప్రభుత్వానికి పతనం మొదలైంది..**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్ కొత్తపేట నెహ్రూ సెంటర్ నందు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును మార్చడంపై తెలుగు తమ్ముళ్లు ఆవేదన. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు కి పాలతో అభిషేకం చేశారు... మాజీ మంత్రి ఎంకే బేగ్ తనయుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎమ్మెస్ బేగ్ మాట్లాడుతూ గతంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే నివాదంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలచే అన్న అని పిలిపించుకున్న ఏకైక నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరితారకరామారావు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం నిత్యం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసమే ఆలోచించినటువంటి ఏకైక నాయకుడు అటువంటి మహానేతను పేరు మీద ఉన్నటువంటి ఎన్టీఆర్ యూనివర్సిటీ పై ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని ఎమ్మెస్ బేగ్ అన్నారు.... విజయవాడ పార్లమెంటు ఉపాధ్యక్షుడు. సుకాసి కిరణ్ మాట్లాడుతూ. యూనివర్సిటీ రావడానికి ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వల్లే వచ్చింది.. యూనివర్సిటీ పేరు మార్పు అనేది జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గమైన ఆలోచనని .అసలు ఎన్టీఆర్ పేరు మార్చాలని ఆలోచన నీలాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రికి ఎలా వచ్చింది... సమయం వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు... ఏకపక్షంగా తీసుకున్న ఆలోచన వల్ల, 2024లో వైసీపీ ప్రభుత్వానికి పతనానికి నాంది ప్రజలే పలుకుతారని.. కిరణ్ కుమార్ అన్నారు. ఈ పాలాభిషేకం నిరసన. ఈ కార్యక్రమంలో 51 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఇది నాగేశ్వరరావు. వెంపాడ ఎర్ర రెడ్డి. బేవర సుధాకర్ . పశ్చిమ నియోజకవర్గ టీం టీడీపీ సభ్యులందరూ. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి గుప్తా....

**వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గుప్తాకు అభినందన.....**



శ్రీకాకుళం జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: నడిపించు అనే నినాదంతో వాకర్స్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తూ...సామాజిక సేవల్లో ముందంజలో ఉన్న వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు 102 ను అగ్రభాగాన నడిపిస్తున్న గవర్నర్ పి.జి.గుప్తా అలుపెరగని ధీశాలి అని వక్తలు కొనియాడారు. గురువారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షతన జాతీయస్థాయి లో అత్యుత్తమ గవర్నర్ గా ద్వితీయ స్థానం పొందిన వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పి.జి.గుప్తా ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం జిల్లా ఉద్యాన శాఖ ప్రధాన అధికారి ఆర్.వి. ప్రసాద్ మాట్లాడుతూ... నడక ఉద్యమం ద్వారా ,అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆరోగ్య భారత్ ఆవిష్కరణకు వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు ఇతోధికంగా కృషి చేస్తున్నాయని అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో సుమారు 145 వాకర్స్ క్లబ్స్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ గుప్తా అందరకీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు,మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కో కొంఖ్యాన మురళీ లు మాట్లాడుతూ... ఆరోగ్యమే మహా భాగ్యము అనే నినాదంతో వాకర్స్ సంస్థలు ముందుకు నడుస్తున్నాయని అన్నారు. గడిచిన 8నెలల్లో గుప్తా గవర్నర్ క్యాబినెట్ జాతీయ,అంతర్జాతీయ ఉత్సవాలు జరుపుతూ,పర్యావరణ పరిరక్షణకు అనేక సామాజిక సేవలు చేశారని,శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో సుమారు 40 లక్షల రూపాయలు వాకర్స్ ఇంటర్నేషనల్ నిధికి జమచేశారని అన్నారు. సర్వమానవ ధర్మం కాపాడటం వాకర్స్ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గేదెల వాసుదేవరావు మాట్లాడుతూ... ఆరోగ్య ప్రదాతలు, సేవామూర్తులు అందరకీ ధన్యవాదాలు తెలిపారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు చేస్తున్న నిస్వార్థ సేవలు వెలకట్టలేని వని అన్నారు. అనంతరం శ్రీకాకుళం నగరానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, వివిధ వాకర్స్ క్లబ్ ల నేతలు వాకర్స్ ఇంటర్నేషనల్ లో సామాజిక సేవలు ఇతర కార్యక్రమాలు నిర్వహించి ఆల్రౌండ్ గా నిలిచిన గవర్నర్ పి.జి.గుప్తాను సత్కరించారు... ఈ కార్యక్రమంలో మాజీ వాకర్స్ గవర్నర్లు గేదెల ఇందిరాప్రసాద్,పోలుమోహంతి ఉమామహేశ్వర రావు,గుడ్ల సత్యనారాయణ, వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు ఐకె.రావు,బి.గౌరీ శంకరరావు,బి.ఎన్. ఆర్.,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు హరికా ప్రసాద్,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి.నాగేశ్వరరావు, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సింహాద్రి వేణుగోపాల్,జామి రాధాకృష్ణ, బత్తుల దేవీప్రసాద్, మలిపెద్ది మల్లిబాబు, గోలీ ఉమామహేశ్వర రావు,డాక్టర్ గంజి ఎజ్రా,నందిగామ వెంకట కామేశ్వర రావు,సుగంధం సంజీవరావు, బెండి శివప్రసాద్, బి.ఎస్.ఎన్. ఎల్. నాయుడు, మారుతీ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు వైశ్యరాజు భీమరాజు, వివేకానంద, ఆదిత్యా వాకర్స్ క్లబ్,పవనపుత్ర వాకర్స్ క్లబ్,బాలాజీ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు....

## ఎసిబిదాడులలో పట్టుబడ్డ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ నాయక్



కంకిపాడుప్రజాపాలన ప్రతినిధి: తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు. కంకిపాడు తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించడం కలకలం రేపింది. కార్యాలయంలో పనిచేసే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ నాయక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు గాను మంతెన గ్రామానికి చెందిన ఆర్ మల్లేశ్వర రావు అనే వ్యక్తి నుంచి రూ. 5000 లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. నగదు స్వాధీనం చేసుకుని కార్యాలయంలోని రికార్డును పరిశీలించారు.

## గుంటూరులో జరిగే బి.పి మండల్ విగ్రహ శంకుస్థాపన కు వేలాదిగా హాజరుకండి: బిసిఇఎఫ్

గుంటూరు:ప్రజాపాలన ప్రతినిధి: దక్షణ భారతదేశంలో మొట్ట మొదటి మండల్ విగ్రహ శంకుస్థాపన గుంటూరు నగరంలో ఆలా వెంకటేశ్వర్లు ఉన్నత సంకల్పంతో 25-9-2022 జరుగుతుంది కావున బి.సి నాయుకులు,ఉద్యోగులు,ఉపాద్యాయులు, విద్యార్థులు ,బి.పి మండల్ గారి అభిమానులు విరివిగా హాజరై కార్యక్రమాలు ను జయప్రదం చేయాలనీ బి.సి.ఎంప్లాయుష్ ఫెడరేషన్ ఎ.పి గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు, శివ నాగేశ్వరావు పిలుపునిచ్చారు. మండల్ కమీషన్ రిపోర్ట్ ద్వారా బీసీల అభ్యున్నతికి 40 అంశాలను అందించి, ఓబీసీ రిజర్వేషన్ కల్పన ద్వారా కోట్ల కొలది బీసీలలో వెలుగు నింపిన మహానుబావుడి విగ్రహ శంకుస్థాపన మన ఏపీలో జరగటం,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఆమహానుభావుడి రుణం తీర్చుకునే అవకాశం మనకి రావటం మన అదృష్టంగా భావిద్దాం.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై నిరసన




పల్నాడు జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణం లో యన్.టి.అర్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. యన్.టి.ఆర్.హెల్తుయూనివర్సిటి పేరు మార్పును ఖండిస్తూ నరసరాపేట నియ్మెజక వర్గం ఇన్ చార్జ్ చదలవాడ.అరవింద.బాబు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో వినుకొండ మాజీ శాసనసభ్యులు .జి.వి.ఆంజనేయులు గారు పార్టీశ్రేణు లతో కలసి ధర్నాచేయడం జరిగింది.. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లు ప్రతులను దహనం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది






తిరుపతి న్యూస్ ఛానల్ ఆఫీస్ లో డాక్టర్ పరమశివన్ గారి పుట్టినరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో త్యాగరాజ్ ఏపీఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, సుబ్రహ్మణ్యం గారు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్, కోమలేశ్వరి గారు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి, ఆదిలక్ష్మి గారు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, మొగల్ అప్ప గారు స్నేహ క్లబ్, ద్వారకా గారు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి, గాలి రవి గారు,శరణ్ బాబు తిరుపతి రూరల్ మండలం పార్స్ మరియు మిత్రులు హాజరవడం జరిగింది




ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా శాస్త్రవేత్తలు చేసినటువంటి కృషిని , వారి యొక్క పరిశోధనల మీద చేకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ పెట్టి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రై డిస్ట్రిబ్యూషన్ స్కూల్ మాస్టర్ గురజాల శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది విద్యార్థులకు అందజేసినటువంటి ప్రైస్ కూడా గురజాల శ్రీనివాసరావు స్పాన్సర్ చేశారు ఈ కార్యక్రమంలో కె ఎస్ వి ప్రసాద్ ఏ నరేంద్ర పి కోటేశ్వరరావు బాబ్జి ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లో సర్వేలు

రాజోలిప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు పడుతున్న అవస్థల పైన కెవిపిఎస్ రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లో సర్వేలు చేయడం జరిగింది అందులో భాగంగా రాజోలి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర వసతి గృహంలో ఈరోజు కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్ విజయకుమార్ వంటలపైన బుక్కులు నోట్స్ లు హాస్టల్ ఫీజుల పైన వసతి సౌకర్యాల పైన విద్యార్థులతో మాట్లాడడం జరిగింది ఈ వసతి గృహంలో 52 మంది విద్యార్థులు ఉన్నారు వంటలు బాగానే ఉన్నాయి.



# మొదటిదే పూర్తవలేదు.. అప్పడే రెండోదా?



రాజమౌళి కారణంగా టాలీవుడ్ సినిమాలకు దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ పెరిగిన విషయం తెలిసిందే. అంతే కాకుండా బిజినెస్ స్థాయి కూడా ఊహించని విధంగా మారిపోయింది. దీంతో మన మేకర్స్ ఏ సినిమా తీసినా బాలీవుడ్ మేకర్స్ వెంటనే రంగంలోకి దిగుతున్నారు. భారీగా డిమాండ్ చేసినా అడిగినంత ఇచ్చేసి మన సినిమాలని దక్కించుకుంటున్నారు. ఇదిలా వుంటే ప్రభాస్ తో రాజమౌళి తెరకెక్కించిన 'ఛత్రపతి'ని హిందీలో యాక్షన్ సినిమాల దర్శకుడు వి. వి. వినాయక్ రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే.హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఇందులో హీరోగా నటిస్తున్నాడు. ఈ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ని '%===%' మూవీని ఉత్తరాదిలో రిలీజ్ చేసిన పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ నిర్మిస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం షూటింగ్ మొదలైన ఈ సినిమా హడావిడి.. అప్ డేట్ అంటూ ఇంత వరకు బయటికి రాలేదు. సినిమా ఇంత వరకు కంప్లీట్ కాలేదు కూడా. అయితే ఈ మూవీ పూర్తి కాకుండానే దర్శకుడు వి.వి.వినాయక్ కు పెన్ స్టూడియోస్ భారీ ఆఫర్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది.దాదాపు రూ. 500 కోట్ల భారీ బడ్జెట్ తో భారీ పాన్ ఇండియా మూవీని పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ నిర్మించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా చెబుతున్నారు. ఈ షాకింగ్ విషయాన్ని నిర్మాత బెల్లంకొండ సురేష్ తాజాగా వెల్లడించారు. 'ఛత్రపతి' డబుల్ పాజిటివ్ చూసిన నిర్మాతలు ఇంప్రెస్ అయ్యారని వినాయక్ తో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని అయితే ఆ ప్రాజెక్ట్ ని రూ. 500 కోట్ల బడ్జెట్ తో చేయబోతున్నారని కథా చర్చలు కూడా జరిగాయని స్పష్టం చేయడంతో అంతా షాక్ అవుతున్నారు. అంతే కాకుండా ఈ సందర్భంగా మరో ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించాడు బెల్లంకొండ సురేష్. 'ఛత్రపతి' సినిమా షూటింగ్ మొదలై చాలా రోజులే అవుతున్నా దీనికి సంబంధించి ఇంత వరకు ఫస్ట్ లుక్ కానీ చిన్న అప్ డేట్ కానీ బయటికి రాలేదు.అయితే ఈ మూవీ షూటింగ్ పూర్తయిందని హీరోయిన్ డేట్ల విషయంలో ఇబ్బందులు తలెత్తడం వల్లే సినిమా ఆలస్యమైందని క్లారిటీ ఇచ్చాడు. ప్రస్తుతం ముంబైలో డబ్బింగ్ పనులు జరుగుతున్నాయట. రాజమౌళి 'ఛత్రపతి'కి మించి హిందీ రీమేక్ లో యాక్షన్ డోసు భారీ స్థాయిలో పెంచేశారట. అంతే కాకుండా ఈ మూవీని వినాయక్ కేవలం 80 రోజుల్లోనే పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇదంతా విన్నవాళ్లంతా ఒక్క అప్ డేట్ లేదు.. అప్పుడే మొదటి పూర్తయింది.. మళ్లీ రెండో ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుగుతున్నాయా? అని ఇండస్ట్రీ వర్గాలు అవాక్కవుతున్నాయట.

## నార్త్ లో స్పెషల్ డే కి మరోసారి "కార్తికేయ 2" సెన్సేషన్.!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం ''కార్తికేయ 2''. మంచి అంచనాలు నడుమ వచ్చిన ఈ సాలిడ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ చిత్రం రిలీజ్ అయ్యి ఇప్పుడు 50 రోజులకి దూసుకెళ్తుంది. మరి అప్పట్లో కార్తికేయ సినిమా ఎంత సంచలన విజయం సాధించిందో ఇప్పుడు ఈ సినిమా అంతకు మించి భారీ హిట్ అయ్యింది.మన తెలుగులోనే కాకుండా నార్త్ లో కూడా సెన్సేషనల్ హిట్ గా ఈ చిత్రం నిలిచింది. ఇక ఈ ఏడాదిలో సెప్టెంబర్ 25న నేషనల్ సినిమా డే కి గాను మళ్ళీ చిత్రం అదిరే లెవెల్లో బుకింగ్స్ నమోదు చేసుకుంటుంది. ఢిల్లీ, ముంబై పూణే తదితర ప్రాంతాల్లో ఈ చిత్రానికి హౌస్ ఫుల్స్ నమోదు చేస్తుందని హీరో నిఖిల్ ఈ స్పెషల్ డే తమ సినిమా సెన్సేషన్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ఇక ఈ సినిమాని అయితే చందూ మొండేటి దర్శకత్వం వహించగా కాల భైరవ సంగీతం అందించాడు.

# దిల్ రాజు ఎప్పుడంటే అప్పుడేనా?



స్టార్ డైరెక్టర్ గుణశేఖర్ చారిత్రాత్మక నేపథ్యంలో తెరకెక్కించిన పీరియాడికల్ మూవీ 'రుద్రమదేవి'. అనుష్క టైటిల్ పాత్రలో నటించిన ఈ మూవీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి విజయాన్ని సాధించింది. అయితే గుణశేఖర్ ఆశించిన స్థాయి సక్సెస్ ని మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. దీంతో కొంత విరామం తీసుకున్న దర్శకుడు గుణశేఖర్ కాళిదాసు విరచిత నవల శాకుంతం ఆధారంగా మహాభరత ఇతిహాసంలోని ఆదిపర్వంలోగల శాకుంతలం దుశ్యంతుడి ప్రేమ గాథని తీసుకుని మైథలాజికల్ డ్రామాగా 'శాకుంతలం'ని మొదలు పెట్టారు.సమంత టైటిల్ పాత్ర పోషించగా దుశ్యంతుడి పాత్రలో మలయాళ నటుడు దేవ్ మోహన్ నటించాడు. మోహన్ బాబు దుర్వాస మహర్షిగా ప్రకాష్ రాజ్ కన్వరిషిగా కీలక పాత్రల్లో నటించిన ఈ మైథలాజికల్ డ్రామాని గుణ టీమ్ వర్క్స్ బ్యానర్ పై గుణశేర్ కుమార్తె నీలిమ గుణ నిర్మించింది. షూటింగ్ పూర్తయింది. గత కొంత కాలంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో భాగంగా గ్రాఫిక్స్ వర్క్ జరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 28న సమంత పుట్టిన రోజు సందర్భంగా ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు.ఇక సెప్టెంబర్ 18న దుశ్యంతుడిగా నటిస్తున్న దేవ్ మోహన్ పుట్టిన రోజు సందర్భంగా అతని ఫస్ట్ లుక్ పోస్టర్ ని వదిలారు. అంతకు మించి ఇంత వరకు ఈ మూవీకి సంబంధించి ఎలాంటి అప్ డేట్ ని మేకర్స్ రిలీజ్ చేయలేదు.గత కొన్ని నెలలుగా ఈ మూవీకి సంబంధించిన సీజీ వర్క్ జరుగుతోంది. జనవరిలో రిలీజ్ అన్నారు కానీ రాలేదు. అయితే పర్ ఫెక్ట్ టైమ్ ని చూసి రిలీజ్ చేయాలని ముందు నుంచి అనుకుంటున్నారు. నీలిమ గుణ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్న ఈ మూవీకి బ్యాక్ సపోర్టర్ గా దిల్ రాజు వున్నారు.ఆయనే ఈ మూవీని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేసే హక్కుల్ని ముందే సొంతం చేసుకున్నారు. దీంతో 'శాకుంతలం' రిలీజ్ డేట్ ఆయన చేతుల్లో వున్నట్టుగా తెలుస్తోంది. ఆయన ఎప్పుడంటే అప్పుడే రిలీజ్ అని గుణశేకర్ అంటున్నారట. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో థియేటర్స్ తో పాటు రిలీజ్ వ్యవహారాలు ఆయనే చూసుకోవాలి కాబట్టి ఆ భారాన్ని దిల్ రాజుకే వదిలేశారట. ఆ కారణంగానే ఆయన ఎప్పుడు సై అంటే అప్పుడు రిలీజ్ చేయాలనే ఆలోచనలో గుణశేఖర్ వున్నట్టుగా తెలుస్తోంది.ఇదిలా వుంటే ఇంత వరకు రిలీజ్ డేట్ కన్ఫర్మ్ కాని ఈ మూవీని డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. జనవరిలో రిలీజ్ అనుకుంటే భారీ సినిమాల పోటీ వుంది. అంతే కాకుండా ఆ టైమ్ లో దిల్ రాజు నిర్మిస్తున్న 'వారసుడు' కూడా రిలీజ్ కాబోతోంది. కాబట్టి దిల్ రాజు 'శాకుంతలం'ని డిసెంబర్ కే రిలీజ్ చేయాలని భావిస్తున్నారట. డిసెంబర్ లో పెద్ద సినిమాల పోటీ వుండే అవకాశం లేకపోవడంతో గుణశేఖర్ కూడా దిల్ రాజు నిర్ణయానికే సై అంటున్నాడట. త్వరలోనే రిలీజ్ పై క్లారిటీ వచ్చే అవకాశం వుందని తెలిసింది.

# సూపర్ స్టార్ రజనీనే దించేసిన లారెన్స్!



మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ రాఘవ లారెన్స్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సినీ పరిశ్రమలో ప్రతిభావంతులైన నటుల్లో లారెన్స్ ఒకరు. కొరియోగ్రాఫర్గా సౌత్ సినిమాలో ఎంతో ఫేమస్. సక్సెస్ ఫుల్ చిత్రాలతో దర్శకుడిగా.. నటుడిగానూ రాణిస్తున్నారు. ప్రస్తుతం కొరియోగ్రఫీ కి దూరంగా ఉంటూ దర్శకుడిగా..నటుడిగా కొనసాగుతున్నారు.ఆయన హీరోగా నటించిన సినిమా రిలీజ్ అయి రెండేళ్లు దాటింది. చివరిగా 'కాంచన-3'తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఆ తర్వాత కోవిడ్ ప్రారంభంతో లారెన్స్ మ్యాకప్ కి దూరమయ్యారు. ఈ క్రమంలోనే కొత్తత చిత్రాలు లాక్ చేసారు. ప్రస్తుతం ఆయన హీరోగా కోలీవుడ్ లో నాలుగైదు చిత్రాలు తెరకెక్కుతున్నాయి. వీటిలో మూడు చిత్రాలపై భారీ అంచనాలున్నాయి.'చంద్రముఖి-2'..'దుర్గ'..'రుద్రన్' సినిమాల రిలీజ్ కోసం కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రుద్రన్ తెలుగులో రుద్రుడుగా రిలీజ్ అవుతుంది. తాజాగా ఈ సినిమా కొత్త పోస్టర్ ఒకటి రిలీజ్ అయింది. ఇందులో లారెన్స్ నలుపు రంగు దుస్తులు ధరించి కనిపిస్తున్నారు. లుక్ సూపర్స్టార్ రజనీకాంత్ను పోలినట్లు ఉంది.రజనీ స్టైల్ హెయిర్ స్టైల్.. స్మైల్..ఆహార్యం అన్ని రజనీని తలపిస్తున్నాయి. లుక్ పరంగా ఈ స్టిల్ కోసం సూపర్ స్టార్ నే అనుకరించినట్లు కనిపిస్తుంది. దీంతో అభిమానులు రజనీ మ్యానరిజమ్ ని కాపీ చేస్తున్నాడా? అంటూ కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా రజనీ స్మైల్ ని మాత్రం ఉన్నది ఉన్నట్లుగా దించేసాడు.. సూపర్బ్ అంటూ ఇద్దరి హీరోల అభిమానులు ఖుషీ అవుతున్నారు.ఈ చిత్రంలో శరత్ కుమార్.. పూర్ణిమ భరద్వాజ్.. నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఆర్డి రాజశేఖర్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్. ఆంథోని ఎడిటర్. ఈ యాక్షన్ థ్రిల్లర్కి కతిరేసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్గా నటిస్తోంది.ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్పి ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా సినిమాను విడుదల చేయాలని మేకర్స్ మొదట ప్లాన్ చేస్తున్నారు. అలాగే లారెన్స్ నటిస్తోన్న ఇతర చిత్రాలు 'చంద్రముఖి-2' ఆన్ సెట్స్ లో ఉంది. 'దుర్గ' సినిమా అనౌన్స్ మెంట్ జరిగింది.

# బిడ్డకి జన్మనిచ్చిన తర్వాత సినిమాలకి నా బాడీ సహకరించడం లేదు: కాజల్



చందమామ.. మగధీర సినిమాలతో టాలీవుడ్ టాప్ హీరోయిన్ గా మారిన కాజల్ అగర్వాల్ ఆ తర్వాత వరుసగా సినిమాల్లో నటించి మెప్పించిన విషయం తెల్సిందే. భారీ బడ్జెట్ తో రూపొందిన ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించిన కాజల్ అగర్వాల్ దాదాపుగా దశాబ్దకాలం పాటు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా సందడి చేసిన విషయం తెల్సిందే.హీరోయిన్ గా బిజీగా ఉన్న సమయంలో కాజల్ అగర్వాల్ తన ప్రియుడు కిచ్లు ను వివాహం చేసుకుంది. పెళ్లి చేసుకున్న తర్వాత హీరోయిన్ గా ఈమె కంటిన్యూ అవుతుందని అంతా భావించారు. ఇంతలోనే గర్భం దాల్చింది.. వచ్చిన ఆఫర్లను కాదన్నది.. నాలుగు నెలల క్రితం బాబుకు జన్మనిచ్చింది. ఇప్పుడు మళ్లీ సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గర్భం దాల్చిన సమయంలో... డెలివరీ అయిన సమయంలో శరీరంలో మార్పులు వస్తాయి. ఆ మార్పులు తిరిగి సాధారణ స్థితికి రావడానికి కాస్త సమయం అయితే పడుతుంది. కొందరు డెలవరీ తర్వాత చాలా త్వరగానే నార్మల్ స్థితికి వస్తారు. కానీ కొందరికి మాత్రం ఎక్కువ సమయం పడుతుంది. కాజల్ అగర్వాల్ మాత్రం చాలా త్వరగానే మునుపటి స్థితికి వచ్చినట్లుగా అనిపిస్తుంది.తాజాగా ఇండియన్ 2 సినిమా షూటింగ్ లో కాజల్ అగర్వాల్ జాయిన్ అయ్యింది. ఆ సందర్భంగా గుర్రపు స్వారీని చేయాలని కాజల్ భావించింది. అందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేసింది. ఆ వీడియోలతో పాటు పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తన బాడీ కాస్త సహకరించడం లేదు.ఇప్పుడు ఎలాంటి వర్కౌట్స్ చేయాలనుకున్నా.. ఏ పని చేయాలన్నా కూడా కాస్త ఇబ్బందిగానే ఉంది. ప్రతి విషయానికి నా బాడీ సహకరించడం లేదు అంటూ ఆమె ఇన్ స్టా గ్రామ్ లో రాసుకుంది. త్వరలోనే పూర్వ స్థితికి వస్తాను అన్నట్లుగా భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చింది. హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ కి గతంలో మాదిరిగా ఆఫర్లు వస్తాయా అంటే చాలా మంది డౌటే అంటున్నారు. అయినా కూడా తన వంతు ప్రయత్నాలు చేస్తూ కెరీర్ లో ముందుకు వెళ్లాలని కాజల్ భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com